www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

సోమవారం, 3.06.2024, హైదరాబాద్ | సంపుటి: 2, సంచిక: 231

## గొప్ప వారసత్వం భిన్న సంస్కృతులు తెలంగాణ సొంతం

– రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము



గొప్ప వారసత్వం, భిన్న సంస్కృతులు తెలంగాణలో కనిపిస్తాయని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు. తెలంగాణ ప్రజలకు ఆమె ఎక్స్(ట్విటర్) వేదికగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఐటీ సేవల్లో రాష్ట్రం గుర్తింపు పొందిందని చెప్పారు. ఈ ప్రాంత ప్రజలు మరింత అభివృద్ధి చెందాలని ఆమె ఆకాంక్షించారు.

### తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం : ప్రధాని మోదీ



తెలంగాణ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశాభివృద్ధికి తెలంగాణ అందించిన సహకారం ప్రతి భారతీయుడికి గర్వకారణమని తెలిపారు. గొప్ప చరిత్ర, విశిష్ట సంస్కృతి ఈ రాష్ట్ర ప్రత్యేకతలని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నట్లు నరేంద్ర మోదీ తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్(ట్విటర్) వేదికగా పోస్టు చేశారు.

## తెలంగాణ ప్రజలు.. బానిససంకెళ్లు తెంచారు

ప్రేమను పంచడం.. పెత్తనాన్ని ప్రశ్నించడమే తెలంగాణ నైజం

- సంక్షేమం ముసుగులో ప్రజలను చెరబట్టాలని చూశారు
- పాలకులు.. పాలితుల మధ్య గోడలు బద్దలు కొట్టాం
- ప్రతిపక్షానికి గౌరవం ఇచ్చాం
- తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి






**విశాలభారతి, స్టేట్ బ్యూరో :**

తెలంగాణ జీవనశైలి స్వేచ్ఛ అని.. ఇక్కడి ప్రజలు బానిసత్వాన్ని భరించరని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో ఆయన మాట్లాడారు. ప్రేమను పంచడం, పెత్తనాన్ని ప్రశ్నించడం రాష్ట్ర ప్రజల తత్వమని చెప్పారు. సంక్షేమం ముసుగులో చెరబట్టాలని చూస్తే ఇక్కడి సమాజం సహించదన్నారు. కాంగ్రెస్ పాలనలో పాలకులు, పాలితుల మధ్య గోడలు బద్దలు కొట్టామని వివరించారు. ఇందిరా పార్కులో ధర్నాలకు అనుమతినిచ్చినట్లు చెప్పారు. ప్రతిపక్షానికి గౌరవం ఇచ్చామన్నారు. తెలంగాణ కలను సాకారం చేసిన కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీకి ఈ సందర్భంగా సీఎం రేవంత్ కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు జాతీయ పతాకాన్ని సీఎం ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో

....మిగతా 2 లో

## అరుణాచల్ ప్రదేశ్‌లో... బీజేపీ విజయం

- సిక్కింలో క్రాంతికారి మోర్చా విన్
- క్లీన్ స్వీప్ చేసిన ఎస్ కేఎం
- అరుణాచల్‌లో 60 సీట్లకు బీజేపీకి 46






**విశాలభారతి,నేషనల్ బ్యూరో :** *అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వచ్చాయి. అరుణాచల్‌ప్రదేశ్‌లో భారతీయ జనతా పార్టీ–బీజేపీ, సిక్కింలో సిక్కిం క్రాంతికారీ మోర్చా (ఎస్‌కేఎం) విజయం సాధించాయి. సిక్కిం అసెంబ్లీలో మొత్తం 32 సీట్లలో ఎస్‌కేఎం పార్టీ 31 స్థానాలు గెలుచుకుంది. ఎన్నికల సంఘం వివరాల ప్రకారం అరుణాచల్‌ప్రదేశ్‌లోని 60 అసెంబ్లీ స్థానాలలో బీజేపీ 46 సీట్లు, నేషనలిస్ట్ పీపుల్స్ పార్టీ – ఎన్‌పీఈపీ 5, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ –ఎన్సీపీ 3, పీపుల్స్ పార్టీ ఆఫ్ అరుణాచల్ – పీపీఏ 2, కాంగ్రెస్ ఒక స్థానాన్ని గెలుచుకున్నాయి. స్వతంత్రులు మూడు చోట్ల విజయం సాధించారని ఎన్నికల సంఘం ప్రకటించింది. బమెంగ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి కుమార్ వయ్ బీజేపీ అభ్యర్థి డోబా లామినో మీద విజయం సాధించారు. అరుణాచల్‌ప్రదేశ్‌లో హస్తం పార్టీ గెలుచుకున్న సీటు ఇదొక్కటే. బీజేపీ అధికారాన్ని నిలబెట్టుకోవడమే కాకుండా సీట్ల సంఖ్యను కూడా*

## బీఆర్ఎస్‌ను ఖతం చేసే... దమ్ముందా?



- 25 ఏండ్ల చరిత్ర ఉన్న పార్టీని లేకుండా చేస్తారా?
- పదేండ్లు పవర్ లో లేకపోతే కాంగ్రెస్ పతనం అయ్యిందా?
- రేవంత్ సర్కారు పట్ల అప్పుడే వ్యతిరేకత
- ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా విజయం మనదే..
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



**విశాలభారతి,స్టేట్ బ్యూరో :**

తెలంగాణలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే మళ్లీ అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. అదివారం తెలంగాణ భవన్‌లో జరిగిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కొందరు బీఆర్ఎస్‌ను ఖతం చేస్తం అంటున్నరని, 25 ఏళ్ల ప్రస్థానమున్న బీఆర్ఎస్‌ను ఖతం చేయడం ఎవరివల్లా కాదని వ్యాఖ్యానించారు. 'తెలంగాణ

....మిగతా 2 లో

## లోక్ సభ ఫలితాల తర్వాత... బీఆర్ఎస్ ఖాళీ



- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రూ.26 వేల కోట్లు వడ్డీలకే చెల్లించామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. జాతీయ బ్యాంకుల వద్ద 10 నుంచి 12 శాతం వడ్డీకి బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు తెచ్చిందని అన్నారు. ప్రపంచంలో వింత అని చెప్పిన మేడిగడ్డ మూడేళ్లలో కూలిపోయిందని ఆగ్రహం వ్యక్తం

....మిగతా 2 లో

## రేవంత్‌కు ఊహించని షాక్!

- పాలమూరు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి
- 111 ఓట్లతో బీఆర్ఎస్ ఘన విజయం
- సొంతజిల్లాలోనే ముఖ్యమంత్రికి ఎదురుదెబ్బ

▶... వివరాలు 2 లో



## తిహాడ్ జైలులో... లొంగిపోయిన కేజ్రీవాల్

- కోర్టు ఆదేశాల మేరకు జైలుకు..
- అంతకుముందు మహాత్ముడికి నివాళి
- 21 రోజుల్లో ఒక్క నిమిషం కూడా వృథా చేయలేదు
- దేశ ప్రయోజనాలకే నా ప్రాధాన్యత: కేజ్రీవాల్






**విశాలభారతి,స్టేట్ బ్యూరో :** ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆదివారం తిహాడ్ జైలులో లొంగిపోయారు. ఎన్నికల ప్రచారం నిమిత్తం సుప్రీం కోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిల్ గడువు ముగియడంతో ఆయన కోర్టు ఆదేశాల ప్రకారం జైలుకు చేరుకున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు తన ఇంటి నుంచి బయల్దేరిన ఆయన రాజ్‌ఘాట్‌లోని మహాత్మా గాంధీ సమాధి వద్ద నివాళు లర్పించారు. అక్కడ నుంచి హనుమాన్ ఆలయానికి వెళ్లి ఆశీర్వాదం తీసుకున్న తర్వాత పార్టీ ఆఫీస్‌కు చేరుకున్నారు. పార్టీ నాయకులతో మాట్లాడిన కేజ్రీవాల్ సుప్రీం కోర్టుకు కృతజ్ఞతలు తెలియజేశారు. "మధ్యంతర బెయిల్‌పై బయటికి రావడంతో ఎన్నికల ప్రచారంలో నా ప్రయత్నాలు ఫలించాయి. 21 రోజుల్లో ఒక్క నిమిషం కూడా వృథా చేయలేదు. కూటమి తరఫున ప్రచారం చేశా. దేశ ప్రయోజనాలకే నా మొదటి ప్రాధాన్యత. ఆ తర్వాతే ఆమ్ ఆద్మీ పార్టీ" అని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో నియంతృత్వ పాలన కొనసాగుతోందని (మోదీ సర్కార్‌ను ఉద్దేశిస్తూ) కేజ్రీవాల్ ఆరోపించారు. ఇదిలా ఉండగా..

....మిగతా 2 లో

విశాల భారతి

GENERAL NEWS

Vishalabharathi Telugu Daily

www.ishalabharathi.comy

epaper: vishalabharathi.comy

జనరల్ న్యూస్ 2

సోమవారం

3.06.2024

హైదరాబాద్

## తిహాడ్ జైలులో లొంగిపోయిన కేజ్రీవాల్



**మొదటిపేజీ తరువాయి :** మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన ఢిల్లీ ముఖ్యమంత్రి లోక్‌సభ ఎన్నికల ప్రచారం కోసం సుప్రీంకోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిల్‌పై మే 10న జైలు నుంచి విడుదలయ్యారు. కోర్టు ఆయనకు 21 రోజుల మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ జూన్ 2న తిరిగి లొంగిపోవాలని ఆదేశించిన విషయం తెలిసిందే.

## లోక్ సభ ఫలితాల తర్వాత.. బీఆర్ఎస్ ఖాళీ

**మొదటిపేజీ తరువాయి :** చేశారు. చేపలు, గొర్రెల పంపిణీ పేరిట గత ప్రభుత్వం రూ.వేల కోట్లు కుంభకోణం చేశారని మండిపడ్డారు. హైదరాబాద్లోని ఆయన మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం గత ప్రభుత్వ లోపాలను తెలిపారు. ప్రపంచంలో వింత అని చెప్పిన మేడిగడ్డ మూడేళ్లలో కూలిపోయిందని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. ఆ ప్రాజెక్టు మరమ్మతులు చేసినా గ్యారంటీ లేదని ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చిందని తెలిపారు. బీఆర్ఎస్ నేత కేసీఆర్ పోయిన సంవత్సరమే దశాబ్ది ఉత్సవాలు చేశారని, మళ్లీ శనివారం మ్మొదలుపెట్టారని పేర్కొన్నారు. అధికారం పోయిందని దుఃఖం వచ్చిందని రాష్ట్ర ప్రజలపై ఏమాత్రం ప్రేమ లేదని ఆరోపించారు. కేసీఆర్‌కు మంత్రి పదవి రాలేదనే తెలంగాణ ఉద్యమం చేపట్టారని విమర్శించారు. ఆ సమయంలో అమాయకులను రెచ్చగొట్టి చంపారని వ్యాఖ్యానించారు. దీంతో పాటు కేసీఆర్‌తో భోజనం చేయాలంటే రూ.లక్ష ఇవ్వాలని తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలో నైతిక విజయం మాదే

**– మంత్రి జూపల్లి కృష్ణారావు**



**విశాలభారతి, స్టేట్ బ్యూరో :** మహబూబ్నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్ కుమార్ గెలుపు సాంకేతికం మాత్రమేనని, నైతిక విజయం కాంగ్రెస్ పార్టీదేనని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గులాబీ పార్టీ మాదిరిగా కాంగ్రెస్ తప్పుడు పద్ధతులు, ఫిరాయింపులకు పాల్పడలేదన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో 1437 ఓట్లు నమోదైతే బీఆర్ఎస్కి 763, కాంగ్రెస్కి 652 వచ్చాయన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ప్రజాప్రతినిధులు కూడా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని తెలిపారు. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పార్లమెంటు ఎన్నికల తీర్పు తర్వాత మాట్లాడాలన్న, మరో 48 గంటల తర్వాత బీఆర్ఎస్ భూస్థాపితం అవుతుందని జూపల్లి జోస్యం చెప్పారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జూన్ 4 తర్వాత గులాబీ పార్టీలో ఎవరూ మిగలరని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఎన్నిక ఏదైనా విజయం కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు.

## కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబానికి కేసీఆర్ అండ

**▸▸ కుమార్తె చదువుకు ఆర్థికసాయం**



**విశాలభారతి, స్టేట్ బ్యూరో :** తెలంగాణ కోసం ప్రాణాలను అర్పించిన అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరోసారి అండగా నిలిచారు. ప్రాణత్యాగంతో కుటుంబ పెద్దను కోల్పోయిన కిష్టయ్య కుటుంబానికి నేనున్నానని ఆనాడే మాట ఇచ్చిన కేసీఆర్ ఇచ్చిన మాటను నిలుపుకుంటూ వస్తున్నారు. ఎంబీబీఎస్ చదివిన కిష్టయ్య కుమార్తె ప్రియాంక పీజీ వైద్య విద్య కోసం మరోసారి ఆర్థిక సాయం అందించారు.ఇచ్చిన మాట ప్రకారం కానిస్టేబుల్ కిష్టయ్య కుమార్తెను గతంలో కేసీఆర్ ఎంబీబీఎస్ చదివించారు. నాడు ఎంబీబీఎస్ పూర్తిచేసుకున్న కిష్టయ్య బిడ్డ ప్రియాంక ఇప్పుడు పీజీ చదువుతున్నది. అందుకు మెడికల్ కాలేజీలో కట్టాల్సిన ఫీజు కోసం అవసరమైన 24 లక్షల రూపాయల చెక్కును ఆదివారం నాడు హైదరాబాద్ నందినగర్‌లోని కిష్టయ్య కుటుంబానికి కేసీఆర్ అందించారు. అనంతరం కిష్టయ్య కుటుంబంతో కలిసి భోజనం చేశారు. అమ్మను కష్టపెట్టకుండా చూసుకోండని కిష్టయ్య పిల్లలకు బాధ్యత గుర్తుచేశారు.

## నేడు పాలిసెట్ రిజల్ట్స్

**▸▸ మధ్యాహ్నం 12 గంటలకు విడుదల**

**▸▸ హాజరుకానున్న బుర్ర వెంకటేశం**

విశాలభారతి, స్టేట్ బ్యూరో : పాలిసెట్ ఫలితాల విడుదలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మాసబ్ ట్యాంక్ టెక్నికల్ బోర్డు కార్యాలయంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం సోమవార మధ్యాహ్నం 12 గంటలకు రిలీజ్ చేయనున్నారు. ఇదిలా ఉండగా పాలిసెట్ ను 259 పరీక్ష కేంద్రాల్లో పరీక్ష నిర్వహించగా మొత్తం 89.23 శాతం విద్యార్థులు హాజరయ్యారు. ఈ పరీక్షకు మొత్తం 92,808 దరఖాస్తు చేసుకోగా 82,809 మంది హాజరయ్యారు. అందులో బాలురు 46,313 మంది, బాలికలు 36,496 మంది పరీక్ష రాశారు. బాలురు 89.72 శాతం నమోదుకాగా, బాలికల హాజరు శాతం 88.60గా నమోదైంది.

# తెలంగాణ ప్రజలు.. బానిససంకెళ్లు తెంచారు

**మొదటిపేజీ తరువాయి :** రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా గన్‌పార్క్ వద్ద అమరవీరులకు నివాళులర్పించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు.. ఆ తర్వాత పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన ఉత్సవాల్లో పాల్గొన్నారు. అక్కడ పతాకావిష్కరణ అనంతరం సీఎం రేవంత్ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఆ తర్వాత ప్రముఖ కవి అందెశ్రీ రచంచిన తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' గేయాన్ని ఆవిష్కరించారు.

అనంతరం సుదీర్ఘంగా ప్రసంగించిన సీఎం రేవంత్.. అమరుల ఆశయాలు, ప్రజల కలలు నెరవేర్చే దిశగా కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. సాంస్కృతిక పునరుజ్జీవనం, ఆర్థిక పునరుజ్జీవనం అంశాలు తెలంగాణ భవిష్యత్ నిర్మాణానికి కీలకాంశాలని వెల్లడించారు. ఆ దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే రెండు గ్యారెంటీల అమలుకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. ఆడబిడ్డలు, ట్రాన్స్‌జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని... పైసా ఖర్చు లేకుండా ఆడబిడ్డలు రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచితంగా వెళ్లే అవకాశం ఈ పథకం కల్పిస్తోందన్నారు.

రాజీవ్ ఆరోగ్య శ్రీ అన్నది కాంగ్రెస్ పేటెంట్ పథకం అని. దీని ద్వారా తొలి సారి పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. ఈ పథకాన్ని మరింత సమర్థంగా అమలు చేయడానికి ఐదు లక్షలు ఉన్న పరిధిని డిసెంబర్ 9, 2023 నుండి పది లక్షల రూపాయలకు పెంచి అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల ఆధునీకరణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ వెల్లడించారు.

రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా ఇళు లేని నిరుపేదలకు సీఎం రేవంత్ గుడ్‌న్యూస్ చెప్పారు. రాష్ట్రంలో లక్షల మంది ప్రజలు సొంత ఇళ్ల కోసం ఎదురు చూస్తున్నారన్న సీఎం.. వారి కలలు నెరవేర్చేందుకు భద్రాద్రి



రాముడి సాక్షిగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. ఈ ఒక్క ఏడాదే 22,500 కోట్ల రూపాయలు వెచ్చింది... పేదల కోసం 4,50,000 ఇళ్లు నిర్మించబోతున్నట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున ఇవ్వబోతున్నామని.. ఇంటి స్థలం లేని వారికి స్థలం, స్థలం ఉన్న వారికి ఇంటి కోసం 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేయబోతున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ వేడకలు ఘనంగా జరుగుతున్నాయి. నేటితో తెలంగాణ ఏర్పడి పదేళ్లు పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా గన్ పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద సీఎం రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు పాల్గొన్నారు. అనంతరం సీఎం పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన వేడుకలకు హాజరయ్యారు. అక్కడ జాతీయ పతాకావిష్కరణ చేసిన అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.

అనంతరం తెలంగాణ రాష్ట్ర గీతాన్ని సీఎం ఆవిష్కరించారు. తెలంగాణ కవి అందె శ్రీ రచించిన ఈ గేయాన్ని ప్రముఖ సినీ దర్శకుడు కీరవాణి స్వరపరిచిన విషయం తెలిసిందే. అనంతరం కాంగ్రెస్ అగ్రనేత్రి సోనియా గాంధీ వీడియో సందేశం ద్వారా తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సొంత రాష్ట్రం కాంగ్రెస్ ఇచ్చిందన్నారు. తెలంగాణ ప్రజల కళలు నెరవేర్చడం తక్షణ కర్తవ్యంగా తాము భావించామని చెప్పారు. తెలంగాణ ప్రజల ఆశయాలను నెరవేర్చడంలో కాంగ్రెస్ వెనుకడుగు వేయదని సోనియా తన వీడియో సందేశంలో పేర్కొన్నారు. అనంతరం మాట్లాడిన సీఎం రేవంత్.. ఈరోజు నాలుగు కోట్ల ప్రజల హృదయాలు ఆనందంతో ఉప్పొంగే పర్వదినం అన్నారు. తెలంగాణ అస్తిత్వానికి, ఆత్మగౌరవానికి పట్టాభిషేకం జరిగి దశాబ్ద కాలం పూర్తయిందని చెప్పారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరులకు ఈ సందర్భంగా నివాళి అర్పిస్తున్నానని అన్నారు. ఆరు దశాబ్దాల మన కలను నిజం చేసిన నాటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్, నాటి యూపీఏ ఛైర్ పర్సన్ సోనియాగాంధీలకు తెలంగాణ సమాజం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ.. అందరికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

దశాబ్ది ఉత్సవాల శుభ సందర్భంలో... అమరుల ఆశయాలు, ప్రజల కలలు నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుందన్నారు. 1. సాంస్కృతిక పునరుజ్జీవనం, 2. ఆర్థిక పునరుజ్జీవనం అని.. ఈ రెండు ఇప్పుడు తెలంగాణ భవిష్యత్ నిర్మాణానికి కీలకాంశాలని చెప్పారు. ఆ దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందని రేవంత్ వెల్లడించారు. సీఎం ప్రసంగం అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులకు పతకాలు అందజేశారు.

అంతకు ముందు సీఎం రేవంత్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. 'బిగించిన పిడికిలి లెక్క ఉంటుంది తెలంగాణ.. ఆ పిడికిలి విప్పిచూస్తే.. త్యాగం.. ధిక్కారం..పోరాటం కనిపిస్తాయి. ఆ స్ఫూర్తితో.. ఈ దశాబ్ధ ఉత్సవాల వేళ.. "పిడికిలి" బిగించి సంకల్పం తీసుకుందాం.. ప్రపంచంతో నా తెలంగాణ పోటీ పడుతుందని.. విశ్వ వేదికపై సగర్వంగా నిలబడుతుందని.. అందరికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు.' అని సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.

### తెలంగాణ గీతం ఆవిష్కరణ.. అందెశ్రీ భావోద్వేగం

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' ప్రజల ముందుకు వచ్చింది. పరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన దశాబ్ది వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి ఈ గీతాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర గీతం 'జయజయహే తెలంగాణ' పాటను సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. పరేడ్ గ్రౌండ్స్ లో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆయన పాటను విడుదల చేశారు. రాష్ట్ర గీతాన్ని జాతికి అంకితం చేశారు. ఈ పాటను అందెశ్రీ రచించగా.. కీరవాణి సంగీతం అందించారు. పాట విడుదల సందర్భంగా రచయిత అందెశ్రీ భావోద్వేగానికి గురయ్యారు. సుఖశాంతుల తెలంగాణ సుభిక్షంగా ఉండాలని అంటూ వస్తున్నా జై తెలంగాణ పాట వింటూ అందెశ్రీ కంట కన్నీటితో ఆ పాటను ఆలకిస్తూ భావోద్వేగం చెందారు.

పాట వింటున్నంత సేపు ఆయన కళ్లలో కన్నీరు ఆగలేదు. తెగింపు, త్యాగాల చరిత్ర కలిగిన ఈ పాటతో ఫరేడ్ గ్రౌండ్ లో అంతా సాగింది. కాగా.. అనంతరం కీరవాణి ని మాట్లాడమన్నారు. పరేడ్ గ్రౌండ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు. అనంరతం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఒకనాడు పొట్ట చేత పట్టి పట్నంకు వచ్చిన యువత%ూ% రేపటి నాడు ప్రపంచానికి మన సత్తా చాటే శక్తిగా మారాలి. తెలంగాణ ఇతర రాష్ట్రాలతో కాదు ప్రపంచంతో పోటీ పడుతుందని నిరూపించాలి. మనకు శక్తి ఉంది, సత్తువుంది%ూ% తెలివి ఉంది, తెగింపు ఉంది, త్యాగాల చరిత్ర ఉంది. ఏం తక్కువ తెలంగాణకు అన్నారు.

## బీఆర్ఎస్‌ను ఖతం చేసే దమ్ముందా?

**మొదటిపేజీ తరువాయి :**వస్తుందని ఎవరూ కల కనలేదు. పదిహేనేళ్ల పోరాటం తర్వాత తెలంగాణ వచ్చింది. బీఆర్ఎస్‌ను ఖతం చేస్తామని మాట్లాడుతున్నరు. ఇవన్నీ టెంపరరీ సెట్‌బ్యాక్స్. మళ్లీ మేం అధికారంలోకి వస్తం. అందులో 100శాతం అనుమానం లేదు. 25 ఏళ్ల ప్రస్థానమున్న పార్టీని ఖతం చేయగలరా..? పదేళ్లు విపక్షంలో ఉన్న కాంగ్రెస్ ఖతమైందా..? ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే మనదే అధికారం' అని కేసీఆర్ ధీమా వ్యక్తంచేశారు. అంతకుముందు కేసీఆర్ తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం అమరవీరులకు నివాళులర్పించారు. ఆ తర్వాత మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. నాడు కాంగ్రెస్ హయాంలో తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే కనీసం నీళ్ల కోసం మాట్లాడినవాళ్లు కూడా లేరన్నారు. పాలమూరులో సభపెట్టి పోరాటం చేస్తే జూరాలకు నీళ్లు వచ్చాయని చెప్పారు. అప్పట్లో కుడి కాలువకు ఫ్రీగా నీళ్లిచ్చి, ఎడమ కాలువకు ఛార్జీలు వసూలు చేసేవాళ్లని తెలిపారు.

### కిష్టయ్య కుటుంబానికి ఆర్థిక సాయం

తెలంగాణ కోసం ప్రాణాలను అర్పించిన అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరోసారి అండగా నిలిచారు. ప్రాణత్యాగంతో కుటుంబ పెద్దను కోల్పోయిన కిష్టయ్య కుటుంబానికి నేనున్నానని ఆనాడే మాట ఇచ్చిన కేసీఆర్ ఇచ్చిన మాటను నిలుపుకుంటూ వస్తున్నారు. ఎంబీబీఎస్ చదివిన కిష్టయ్య కుమార్తె ప్రియాంక పీజీ వైద్య విద్య కోసం మరోసారి ఆర్థిక సాయం అందించారు. ఇచ్చిన మాట ప్రకారం కానిస్టేబుల్ కిష్టయ్య కుమార్తెను గతంలో కేసీఆర్ ఎంబీబీఎస్ చదివించారు. నాడు ఎంబీబీఎస్ పూర్తిచేసుకున్న కిష్టయ్య బిడ్డ ప్రియాంక ఇప్పుడు పీజీ చదువుతున్నది. అందుకు



మెడికల్ కాలేజీలో కట్టాల్సిన ఫీజు కోసం అవసరమైన 24 లక్షల రూపాయల చెక్కును ఆదివారం నాడు హైదరాబాద్ నందినగర్‌లోని కిష్టయ్య కుటుంబానికి కేసీఆర్ అందించారు. అనంతరం కిష్టయ్య కుటుంబంతో కలిసి భోజనం చేశారు. అమ్మను కష్టపెట్టకుండా చూసుకోండని కిష్టయ్య పిల్లలకు బాధ్యత గుర్తుచేశారు.

### ఎగ్జిట్ పోల్స్ ఓ గ్యాంబ్లింగ్

ఎగ్జిట్ పోల్స్ ఒక గ్యాంబ్లింగ్ అని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఇదంతా ఓ గ్యాంబ్లింగ్‌లా తయారయ్యిందని వ్యాఖ్యానించారు. ఒక్కో సర్వే సంస్థ ఒక్కోలా లెక్కలు చెబుతున్నాయని విమర్శించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకల్లో ఆయన మాట్లాడారు. 'రాజకీయ ఫలితాలు వస్తుంటాయి. పోతుంటాయి. గెలుపోటములు ఎలా ఉన్నా ప్రజాక్షేత్రంలో పనిచేస్తూనే ఉండాలి. ఎగ్జిట్ పోల్స్‌లో బీఆర్ఎస్‌కు 11 స్థానాలు వస్తాయని ఓ సంస్థ చెబితే.. ఒక సీటే వస్తుందని మరో సంస్థ చెప్పింది. చెప్పారు. 11 సీట్లు వచ్చినంత మాత్రాన పొంగిపోయేది లేదు. మూడు సీట్లు వచ్చినంత కుంగిపోయేది లేదు. రాజకీయంగా జయాపజయాలు మనకు లెక్కకాదు' అని వ్యాఖ్యానించారు.

## అరుణాచల్ ప్రదేశ్‌లో... బీజేపీ విజయం

**మొదటిపేజీ తరువాయి :** పెంచుకుంది. పది స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తాజా ఎన్నికల్లో బీజేపీకి 54.57 శాతం ఓట్లు దక్కాయి. నేషనల్ పీపుల్స్ పార్టీ 16.11 శాతం ఎన్సీపీకి 10.43 శాతం ఓట్లు వచ్చాయి. 2019లో అరుణాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 41 సీట్లు గెలుచుకుంది.



ఎన్‌పీపీ 5, ఎన్సీపీ 4, జనతాదళ్ యునైటెడ్ 7 చోట్ల విజయం సాధించాయి.

## రేవంత్‌కు ఊహించని షాక్!



**విశాలభారతి, స్టేట్ బ్యూరో :** మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉపఎన్నికలో బీఆర్ఎస్ (%దీ=ూ%) ఘన విజయం సాధించింది. పార్టీ అభ్యర్థి నవీన్‌కుమార్ రెడ్డి 111 ఓట్ల మెజార్టీతో విజదుందుభి మోగించారు. మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే ఆయన గెలుపొందడం విశేషం. దీంతో సొంత జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఎదురుదెబ్బ తగిలినట్లయింది. తిరిగి తమ స్థానాన్ని నిలబెట్టుకోవడంతో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున సంబురాలు చేసుకుంటున్నారు. మొత్తం 1,437 ఓట్లు పోలవగా అందులో 21 ఓట్లు చెల్లనివిగా నిర్ధారించారు. మిగిలిన 1,416 ఓట్లలో బీఆర్ఎస్‌కు 763, కాంగ్రెస్ అభ్యర్థికి 652 ఓట్లు వచ్చాయి. ఉమ్మడి జిల్లా స్థానిక ప్రజాప్రతినిధుల ఎమ్మెల్సీగా ఉన్న కశిరెడ్డి నారాయణరెడ్డి గత నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ మారడం.. కల్వకుర్తి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఈ స్థానం ఖాళీ అయ్యింది. దీంతో మార్చి 28న ఎన్నికలు నిర్వహించారు. బీఆర్ఎస్ తరఫున నవీన్‌కుమార్ రెడ్డి పోటీ చేయగా, కాంగ్రెస్ పార్టీ నుంచి మన్నె జీవన్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా సుదర్శన్‌గౌడ్ బరిలో నిలిచారు. ఈ పోటీకి బీజేపీ దూరంగా ఉన్నది. మొత్తం 1437 మంది ఓటుహక్కు వినియోగించుకోగా, ఇద్దరు ఎంపీటీసీలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. మహబూబ్నగర్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీగా విజయం సాధించిన బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి పార్టీ అధినేత కేసీఆర్ ఆశీర్వాదం తీసుకున్నారు. ఆయన బంజారాహిల్స్ నందినగర్లోని నివాసంలో కేసీఆర్ను కలిశారు. బీఆర్ఎస్ అధినేత నవీన్ కుమార్ రెడ్డిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.బీఆర్ఎస్ నేతలందరూ ఆయనకు అభినందనలు తెలిపారు. మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నేతలు సమావేశంలో పాల్గొన్నారు. అలాగే రాష్ట్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న వేడుకలపై చర్చించినట్లు సమాచారం.

# చేతిలో చిప్పతో రేవంత్ ఢిల్లీలో ప్రదక్షిణలు



- సీఎం అయ్యాక బలి దేవత.. దేవతగా మారిందా?
- ఉద్యమకారులకు న్యాయం చేయాల్సిందే..
- లేదంటే సీఎంకు ఐదేండ్లు కష్టకాలమే..
- రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :** రాష్ట్రాన్ని మాజీ సీఎం కేసీఆర్ అప్పులకుప్పగా మార్చారని, కేసీఆర్ ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చిప్ప చేతికిస్తే.. రేవంత్ రెడ్డి ఆ చిప్ప చేత పట్టుకుని ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ ఘాటు విమర్శలు చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ అధిష్టానం ఒత్తిళ్లకు లొంగిపోయి బీఆర్ఎస్ తో రేవంత్ రెడ్డి లాలూచీ పడుతున్నారని ఆయన విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ కేసును అందుకే సీబీఐకి అప్పగించడం లేదని ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. తొలి దశ ఉద్యమంలో 369 మంది ప్రాణాలను అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం బలిగొందని, కానీ తెలంగాణ ఉద్యమానికి బీజేపీ మద్దతు తెలిపి పోరాటం చేసిందని ఆయన గుర్తుచేశారు. తెలంగాణ బిల్లుకు మద్దతిస్తామని రాజ్ నాథ్ సింగ్ హామీ ఇచ్చారనే విషయాన్ని వివరించారు. అలాగే సుష్మా స్వరాజ్, అరుణ్ జైట్లీ లోక్ సభ, రాజ్యసభలో తెలంగాణ కోసం గళమెత్తారని లక్ష్మణ్ చెప్పారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్రను వక్రీకరిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణ ఉద్యమం సమయంలో సోనియా గాంధీని రేవంత్ రెడ్డి బలి దేవత అన్నారని, కానీ ముఖ్యమంత్రి అయ్యాక బలి దేవత, తెలంగాణ దేవత అయిందా అంటూ ఆయన విమర్శించారు. బలి దేవతను ఎలా ఆరాధిస్తున్నారో సమాధానం చెప్పాలని లక్ష్మణ్ ప్రశ్నించారు. నాటి కేసీఆర్ ప్రభుత్వం కవులు, కళాకారులు, ఉద్యమకారులను విస్మరించిందని, ఈ ప్రభుతవం బీజేపీని భాగస్వామ్యం చేయలేదని ఆయన మండిపడ్డారు. రేవంత్ రెడ్డి రాజకీయ వివాదాలు సృష్టించి కాలం గడుపుతున్నారని లక్ష్మణ్ చురకలంటించారు. దీనిపై కోదండరాం నోరు మెదపకపోవడం దేనికి సంకేతమని ఆయన ప్రశ్నించారు. తెలంగాణను సోనియా ఇచ్చిందని రేవంత్ రెడ్డి చెప్పడం సరికాదని ఫైరయ్యారు. సకల జనులు పోరాటం చేసి తెలంగాణను సాధించుకున్నారని వివరించారు. నీళ్లు, నిధులు, నియామకాలను అమలు చేయకపోవడం వల్లే కేసీఆర్ ను గద్దె దించారని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇకపోతే తెలంగాణ ప్రజలు మోదీ వైపు ఉన్నారని ఎగ్జిట్ పోల్స్ చెబుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డికి కనువిప్పు కలగాలని లక్ష్మణ్ సూచించారు. కవులు, కళాకారులు, ఉద్యమకారులకు న్యాయం చేయకపోతే రేవంత్ రెడ్డికి ఈ ఐదేళ్లు కష్ట కాలమేనని లక్షణ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమం అనంతరం లక్ష్మణ్ తొలిదశ తెలంగాణ ఉద్యమకారులను. పారిశుధ్య కార్మికులను సన్మానించారు.

## నేటి నుంచి టెన్త్ సప్లిమెంటరీ

- ఈనెల 13 వరకు ఎగ్జామ్స్
- 51,237 మంది దరఖాస్తు
- 170 పరీక్ష కేంద్రాల ఏర్పాటు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో :** రాష్ట్రంలో సోమవారం నుంచి పదో తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈనెల 3 నుంచి 13 వరకు పరీక్షలు జరగనున్నాయి. ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకూ పరీక్షలు కొనసాగనున్నాయి. ఈ పరీక్షకు 51,237 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో 31,625 మంది అబ్బాయిలు, 19,612 మంది అమ్మాయిలు ఉన్నారు. వీరికోసం రాష్ట్రవ్యాప్తంగా 170 పరీక్షా కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. పరీక్షలు సాజావుగా జరిగేందుకు 38 ఫ్లైయింగ్ స్క్వాడ్స్ బృందాలను ఏర్పాటుచేశారు. 2 వేల మంది వరకూ ఇతర సిబ్బందిని నియమించినట్టు పేర్కొన్నారు. కాగా, విద్యార్థులు గంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు.

## ఘనంగా తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలు



**సైదాపూర్, విశాల భారతి :** మండల కేంద్రంలో రాష్ట్ర రవాణ, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నేటితో పదేళ్లు పూర్తయిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంత సుధాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇది మొదటి అవతరణ దినోత్సవం కావడంతో ఈ వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిచారు. మంత్రి పొన్నం ప్రభాకర్ అండదండలతొ మండలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరపమన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మిట్టపల్లి కిష్టయ్య, సారబుడ్ల రాజిరెడ్డి, వీరగోని సదానందం, నవీన్, రాజు, ఆంజనేయులు మద్ది పవన్, దాసరి సందీప్ కుమార్ పాల్గొన్నారు.

## బంగారు తెలంగాణ దిశగా అడుగులు వేయాలి

- ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకలు
- టి.ఎన్.జీ.ఓస్ జిల్లా అధ్యక్షులు డా.ఎస్.ఎం. హుస్సేని (ముజీబ్)



**విశాలభారతి, హైదరాబాద్ :** అమరుల త్యాగాల పునాదులపై ఏర్పడ్డ రాష్ట్రం బంగారు తెలంగాణ దిశగా అడుగులు వేయాలని ఎన్.జీ.ఓస్,యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డా.ఎస్.ఎం. హుస్సేని (ముజీబ్) అన్నారు. ఆదివారం తెలంగాణ ఆవిర్భావదినోత్సవ సందర్భంగా గృహకల్ప కార్యాలయంలోకార్యవర్గ సభ్యులు ఉద్యోగుల సమక్షంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. దశాబ్దాల పాటు సాగిన ఉద్యమాలు, బలిదానాల ఫలితంగా ఏర్పడిన రాష్ట్రం ప్రజల భావోద్వేగాలతో ముడిపడి ఉన్నదని గుర్తు చేశారు. అమరుల త్యాగాల పునాదుల పైన ఏర్పడ్డ రాష్ట్రం మన తెలంగాణ బంగారు తెలంగాణ దిశగా అడుగులు వేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఉద్యోగులు ఇంకా కష్టపడి ప్రజలకు మెరుగైన సేవలందిస్తామని తెలియచేస్తూ అందరికీ రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు చెప్పారు. కార్యక్రమంలో కార్యదర్శి ఎస్.విక్రమ్ కుమార్, అసోసియేట్ అధ్యక్షులు కే.ఆర్.రాజ్ కుమార్, సభ్యులు వైదిక్ శస్త్ర, బొల్లిగిద్ద శంకర్, శ్రీధర్ నాయుడు, ముఖీం ఖురేషి, ముహమ్మద్ వహీద్, మిత్రులు ఉస్మాన్ అలీ ఉస్మాని మరియు రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకల సందర్భంగా డాక్టర్ ముజీబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు, ఉద్యోగులకు రాష్ట్ర సెంట్రల్ లైబ్రరీ, అఫ్జల్ గంజ్ లో అన్న ప్రసాదవితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతన స్టేట్ సెంట్రల్ లైబ్రరీ చైర్మన్ శ్రీ.రియాజ్ అహ్మద్ కేంద్ర సంఘ అధ్యక్షులు మారం జగదేశ్వర్ జిల్లా అధ్యక్షులు డా.ముజీబ్ కలిసి ఉద్యోగుల సమక్షంలో ఘనంగా సన్మానించారు.




# పారదర్శకంగా అన్ని రంగాలలో అభివృద్ధి జరుగుతోంది



**వనపర్తి విశాల భారతి :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సర్వం త్యాగం చేసిన అమర వీరుల ఆకాంక్షలు, ఆశయాల సాధన దిశగా అందరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఐ.డీ.ఓ.సీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ...
తెలంగాణ రాష్ట్రం ఏ ఆశయంతో అయితే ఏర్పడిందో ఆ దిశగా మనందరం కృషి చేసి ప్రతి ఒక్కరికీ సామాజిక న్యాయం, ఆర్థిక ఫలాలు అందించే విధంగా రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. సాధించుకున్న రాష్ట్రంలో ప్రతి ఎకరాకు సాగు నీరు, తాగు నీరు అందే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని, ఇదేక్రమంలో ఉద్యోగ ఖాళీలు అన్నీ భర్తీ చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడం, ప్రైవేటు రంగంలో సైతం అధిక ఉద్యోగాలు పొందేందుకు ప్రభుత్వం ఉత్తమ పారిశ్రామిక విధానం అవలంభిస్తుందని కలెక్టర్ తెలిపారు.

**పారదర్శకంగా ప్రజా పాలన:**

తెలంగాణాలో ఇప్పుడు ప్రజా పాలన కొనసాగుతోందని, డిసెంబర్ లో అధికారం చేపట్టిన ప్రభుత్వం ప్రజల ఆశలు, ఆకాంక్షలకి పెద్ద పీట వేసిందన్నారు. తెలంగాణ ప్రజలు కోరుకున్న అసలు సిసలైన మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజలకిచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలకు అర్హులైన వారందరూ దరఖాస్తులు చేసుకోవాలని ప్రజలనుంచి అర్జీలను స్వీకరించడం జరిగిందని తెలిపారు.

**ప్రజా సమస్యలు తీర్చేందుకు ప్రజావాణి:**

జిల్లాలోని ప్రజల వివిధ సమస్యలు తీర్చేందుకు కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని, ఇట్టి కార్యక్రమంలో ప్రజలనుండి అర్జీలను స్వీకరించి వాటి పరిష్కారానికై ఎప్పటికప్పుడు సంబందిత శాఖాధిపతులకు సూచనలను ఇచ్చి పరిష్కరించడం జరుగుతున్నదని వెల్లడించారు.

**1,74,993 మంది రైతులకి రైతు భరోసా లబ్ధి:**

యాసంగి పంటకు పెట్టుబడి సాయంగా ప్రభుత్వం జిల్లాలోని రైతులందరికీ 'రైతు భరోసా' నిధులు పంపిణీ చేసిందన్నారు. వనపర్తి జిల్లాలో 1,74,993 మంది రైతులకు సుమారుగా రూ180 కోట్ల 50 లక్షలు వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. అన్ని పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీ లు ఏర్పాటు చేసిందని తెలిపారు. జూన్ 12 న పాఠశాలల ప్రారంభానికి ముందే జిల్లా అంతటా బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అందువల్ల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించినప్పుడే ప్రజాస్వామ్య విలువలు నిలబడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రక్షిత కే మూర్తి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి, ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అంబరాన్నంటిన అవతరణ వేడుకలు

- ట్యాంక్ బండ్ పై ఘనంగా సంబురాలు
- కిటకిటలాడిన ట్యాంక్ బండ్ పరిసరాలు
- తెలంగాణ చరిత్ర చాటి చెప్పేలా ఉత్సవాలు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్స సంబరాలు అంబరాన్నంటాయి. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ హాజరయ్యారు. గవర్నర్‌తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్రమంత్రులు, సీఎస్ శాంతి కుమారి, పలువురు మంత్రులు తదితరులు ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను పరిశీలించారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి కళాకారులు వేడుకలకు వచ్చారు. వారు తెలంగాణ చరిత్ర, సంస్కృతిని చాటిచెప్పేలా 17 కళలను ప్రదర్శించారు. ప్రత్యేక కార్యక్రమాలను వీక్షించేందుకు నగరవాసులు భారీగా తరలిరావడంతో ట్యాంక్‌బండ్ పరిసరాలు కిటకిటలాడాయి. వేడుకలు జరుగుతున్న సమయంలో వర్షం పడటంతో సాంస్కృతిక కార్యక్రమాలకు ఆటంకమేర్పడింది. వేడుకల్లో భాగంగా జయహే తెలంగాణ రాష్ట్ర గీతానికి ఐదు వేల మంది ట్రైనీ పోలీసులతో నిర్వహించిన ఫ్లాగ్ వాక్ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో డీజీపీ రవి గుప్తా, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, అందెశ్రీ, కీరవాణి, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు, ప్రజాప్రతినిధులు తదితరులు హాజరయ్యారు. ఉదయం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో రాష్ట్రీయ గీతం జయజయహే తెలంగాణ గేయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. జూన్ 2 ఆదివారం రోజు తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' ప్రజల ముందుకు వచ్చింది. పరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన దశాబ్ది వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి ఈ గీతాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర గీతం 'జయజయహే తెలంగాణ' పాటను సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. పరేడ్ గ్రౌండ్స్ లో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆయన పాటను విడుదల చేశారు. ఈ పాటను అందెశ్రీ రచించగా.. కీరవాణి సంగీతం అందించారు. పాట విడుదల సందర్భంగా రచయిత అందెశ్రీ భావోద్వేగానికి గురయ్యారు.

## గిరిజన రిజర్వేషన్లను తగ్గిస్తే ఊరుకోం

- తగ్గించాలని పలువురు కుట్ర చేస్తున్నారు
- అలాంటిది జరగకుండా చూసుకునే బాధ్యత రాష్ట్ర సర్కార్ దే..
- ఆలిండియా బంజారా సేవా సంఘం నాయకులు

విశాలభారతి,బ్యూరో : రాష్ట్రంలో గిరిజన రిజర్వేషన్లను తగ్గిస్తే ఊరుకోబోమని ఆలిండియా బంజారా సేవా సంఘం నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. హైదరాబాద్ మింట్ కాంపౌండ్ లో ఆదివారం నిర్వహించిన మీడియ సమావేశంలో ఆలిండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ నాయక్ మాట్లాడుతూ.. గిరిజనులకు జనాభా ప్రతిపాదికన విద్యా, ఉద్యోగాల్లో అమలవుతున్న 10 శాతం రిజర్వేషన్ ను విచ్ఛినం చేయడానికి కొంతమంది కుట్ర చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం దీనిపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టి ఈ కుట్రను భగ్నం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వెనుకబడిన గిరిజన సమాజం ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న తరుణంలో ఇద్దరు వ్యక్తులు హైకోర్టులో కేసు వేశారని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం వాదనలు వినిపించి కేసు కొట్టి వేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గిరిజన సమాజాన్ని అణగదొక్కాలని చూస్తున్న వారిపై గిరిజన విద్యార్థి, ఉద్యోగ సంఘాలు, ప్రజా సంఘాలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర నాయకులు ఆర్ మోహన్ సింగ్, తేజావత్ జోగారం, గోపీచంద్, కిషన్ నాయక్, ధనుంజయ నాయక్, శివాజీ రాథోడ్, నారాయణ నాయక్, ఏ ప్రవీణ్ నాయక్, హరిసింగ్ యాదవ్, రమావత్ విష్ణు నాయక్ పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగం పెరుగుతోంది

- సరఫరా చేయాల్సిన బాధ్యత అందరిపై ఉంది
- ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ

**విశాల భారతి, స్టేట్ బ్యూరో :** రాష్ట్రంలో విద్యుత్ వినియోగం రోజురోజుకూ పెరుగుతోందని, డిమాండ్ కు తగినట్లుగా నిరంతరం కరెంట్ సరఫరా చేయాలని ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ తెలిపారు. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థలో తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. సంస్థ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి సీఎండీ ముషారఫ్ ఫరూఖీ జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడినప్పటి నుంచి పలు రంగాల్లో విశేష అభివృద్ధి సాధించామని, అందులో ముఖ్యంగా విద్యుత్ రంగంలో కొత్త గణనీయమైన అభివృద్ధి సాధించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఇన్ చార్జీ డైరెక్టర్లు కే రాములు, నంద కుమార్, నర్సింహులు, సుధా మాధురి, చీఫ్ విజిలెన్స్ అధికారి నారాయణ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఇదిలా ఉండగా విద్యుత్ నియంత్రణ మండలిలో నిర్వహించిన వేడుకల్లో చైర్మన్ శ్రీరంగరావు జెండా ఆవిష్కరించారు.

## చినుకు పడితే సీసీరోడ్లు డ్రైనేజీమయం



**ధర్పల్లి విశాల భారతి,:** వర్షాకాలం ప్రారంభం అయిన సందర్భంగా జూన్ నెలలో మొదటి ఆదివారం రోజు తేలికపాటి వర్షాలు కురిసాయి. కొద్దిపాటి వర్షానికి ధర్పల్లి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ నుండి నెహ్రూ రోడ్డు లో గల సీసీ రోడ్ డ్రైనేజీమయం అయిందని గ్రామస్తులు వాపోతున్నారు. రానున్న రోజుల్లో వర్షం విపరీతంగా పడితే పరిస్థితి ఎలా ఉంటుందో అని ప్రజలు అయోమయంలో ఉన్నారు. వర్షాకాలం వస్తున్న సందర్భంగా గ్రామ ప్రత్యేక అధికారి దృష్టిసారించి ప్రతి వీధుల్లో డ్రైనేజీ శుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని శుభ్రంగా ఉండడం వలన డ్రైనేజీ వాటర్ మురికి కాలువ గుండా వెళ్ళిపోతుందని ధర్పల్లి ప్రజలు కోరుతున్నారు.



## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సంబురం

**ధర్పల్లి విశాల భారతి :** ధర్పల్లి మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక అధికారులు గ్రామపంచాయతీ ఆవరణలో, మండల పరిషత్, రెవెన్యూశాఖ, పోలీస్ శాఖ, విద్యుత్ శాఖ అధికారులు జాతీయ జెండా ఆవిష్కరించి అనంతరం మిఠాయిలు పంచి ఘనంగా జరుపుకున్నారు. అలాగే దుబ్బాక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గాదారి పోతన్న కార్యకర్తలతో కలిసి జెండా ఎగరవేసి మిఠాయి పంచి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దుబ్బాక గ్రామ శాఖ అధ్యక్షుడు గాదారి పోతన్న , ఉపాధ్యక్షుడు సతీష్ గౌడ్, కార్యకర్తలు లక్ష్మీ నర్సయ్య, ప్రేమ్ కుమార్,జలం, అవుసుల ప్రకాష్, బర్ల నర్సయ్య, సంతోష్, మహిపాల్, చంద్రపల్లి చరణ్, మాజీ సర్పంచ్ శిరస్సు వెంకటేష్,నూకల రమేష్, వెంకన్న, నూకల సాయిలు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు




**భీమదేవరపల్లి విశాల భారతి :** హనుమకొండ జిల్లా హార్టికల్చర్ అండ్ సెరికల్చర్ అధికారి ఆర్.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఆయిల్ ఫామ్ సాగుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ రకాల సబ్సిడీలను అందిస్తున్న దృష్ట్యా హార్టికల్చర్ అధికారి బి.మానస, కే.ఎన్ బయో సైన్సెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఎం.డి పి.సుధా రెడ్డి, కుశాల్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని కొత్తపల్లి, ఎల్కతుర్తి మండలం బావుపేట వద్ద ఆదివారం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హార్టికల్చర్ ఆఫీసర్ మానస మాట్లాడుతూ.. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం ఉండడం వల్ల ప్రభుత్వం పెద్ద ఎత్తున ఆయిల్ ఫామ్ తోటలను ప్రోత్సహిస్తున్నదని అన్నారు. రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కంపెనీల మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం ఫ్యాక్టరీ జోన్ లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులను ఆయిల్ ఫామ్ సాగు వైపు ప్రోత్సహించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు హేమంత్ కుమార్ రెడ్డి, ఆయిల్ ఫామ్ జిల్లా కోఆర్డినేటర్ కే. రంజిత్ పాల్గొన్నారు.

## వాడిలో ఘనంగా పోచమ్మ పండుగ

- పోచమ్మ తల్లికి బోనాలు
- మొక్కులు తీర్చుకున్న ప్రజలు



**ధర్పల్లి విశాల భారతి :** ధర్పల్లి మండలం వాడి గ్రామంలో ఆదివారం ఘనంగా పోచమ్మ పండగ నిర్వహించారు. పెద్ద పోచమ్మ, నల్ల పోచమ్మ, బ్రాహ్మణ పోచమ్మ, బద్ది పోచమ్మ, ముత్యాల పోచమ్మ, గాలి పోచమ్మ, గుండీలమ్మ, సారాలమ్మ, ఐదు చేతుల పోచమ్మ, అడెల్లి పోచమ్మ, ముత్తడి పోచమ్మ, మహిషాసురుడు, పోతరాజు లాంటి గ్రామ దేవతలను గురువారం ప్రతిష్టించగా ఆదివారం ఘనంగా పండగ చేశారు. పోచమ్మ తల్లికి బోనాలు తీశారు. యాటలు కోసి, కల్లు సాకలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కుందేలు ప్రభు మాట్లాడుతూ.. గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ట గ్రామ అభివృద్ధి కమిటీ, గ్రామస్తుల, దాతల సహకారంతో ఘనంగా నిర్వహించుకొగా సంతోషంగా ఆదివారం పండగ జరుపుకున్నామని అన్ని కులాల ఆధ్వర్యంలో పోచమ్మ పండగ జరుపుకొని గ్రామ ప్రజలు, గొడ్డు గోజ, పాడి పంటలు బాగుండాలని ఆ తల్లిని వేడుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు గజ్జల రమేష్, బి.సాయిలు, అమ్రాజ్ నడిపెన్న, కర్క రమేష్, మూలిగే నరేందర్, తెడ్డు భాస్కర్, సాకలి లక్ష్మి, గ్రామస్తులు కొత్త వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# క్రికెట్ క్రీడాకారునికి మంత్రి పొన్నం ఆర్థిక సహాయం

- మధ్యప్రదేశ్ టూర్‌కి ఎంపికైన మట్టెల శివ కుమార్
- జిల్లాకు మంచి పేరు తేవాలని మంత్రి పిలుపు

**చిగురుమామిడి, విశాల భారతి :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన క్రికెట్ క్రీడాకారుడు మట్టెల శివకుమార్ మధ్యప్రదేశ్ టూర్ కి ఎంపికయ్యారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే టూర్ కు కావలసిన అన్ని రకాల వసతులను ఏర్పాటు చేసి ఆర్థికంగా అండగా నిలిచారు. మధ్యప్రదేశ్ లో జరిగే క్రికెట్ పోటీల్లో దాదాపు 5రోజులపాటు శివ పాల్గొననున్నారు. గత ఆరు నెలలుగా హైదరాబాద్ లోని



ప్రముఖ క్రికెట్ అకాడమీ అయిన ఎన్ఎస్సి క్లబ్ లో హెడ్ కోచ్ లవన్ పటేల్ ఆధ్వర్యంలో శిక్షణ తీసుకుంటున్నాడు. ఈ 6నెలలు అహర్నిశలు కష్టపడి క్రికెట్ నేర్చుకున్నాడు. శివ టాలెంట్ ను గుర్తించి కోచ్ లవన్ పటేల్ హైదరాబాద్ ఎన్ఎస్ఈ జట్టులో స్థానం కల్పించాడు. మంత్రి స్పందిస్తూ శివకు ఎల్లవేళలా తోడుంటానని కరీంనగర్ జిల్లాకు మంచి పేరు తేవాలని ఆర్థిక సాయం చేస్తూ శివకు అన్నివేళలా తోడుంటానని హామీ ఇచ్చారు.శివ తల్లిదండ్రులు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.తమకు సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డికి, గ్రామ శాఖ అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు నరేందర్ సింగ్,మల్లేశం,షాబుద్దీన్ బోయిని వేణు,మట్టెల లక్ష్మణ్,సుద్దాల ప్రవీణ్,తదితరులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

- ఎమ్మెల్యే కసిరెడ్డి
- జేఏసీ ఆధ్వర్యంలో 150మంది ఉద్యమకారులకు సన్మానం



**కల్వకుర్తి విశాల భారతి :** కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర సాధనలో వారి కృషి ఎనలేనిదని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం కల్వకుర్తి పట్టణంలో ఘనంగా వేడుకలను జరుపుకున్నారు. పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం దగ్గర తెలంగాణ ఉద్యమకారుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యమకారులను సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఆంధ్ర దోపిడీ పరిపాలన వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ ఉద్యమంలో కల్వకుర్తి ప్రాంతానికి ఒక చారిత్రక నేపథ్యం ఉందని అన్నారు. దీక్షలు ,ధర్నాలు, రాస్తారోకోలు, నిరాహార దీక్షలు, ఆమరణదీక్షలు, రాజీనామాలతో ఈ ప్రాంతం ఉద్యమరూపం సంతరించుకున్నదని, నీళ్లు నిధులు, నియామకాలు, కరెంటు, బొగ్గు దోచుకుపోతున్న ఆంధ్ర దోపిడీకి పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ఉద్యమం నువ్వే తిన్న జరిగిందని గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు ఉపాధ్యాయులు, అధ్యాపకులు, న్యాయవాదులు, జర్నలిస్టులు, మేధావులు కవులు, కళాకారులు, కుల సంఘాలు, ప్రజాసంఘాలు రైతులు ,మహిళలు సబ్బండ వర్గాలను జేఏసీ ఏకంచేసి దక్షిణ తెలంగాణలోనే అత్యధికంగా 175 రోజులు రిలే నిరహార దీక్షలు కొనసాగించే అవకాశం కల్వకుర్తి దక్కిందని చెప్పారు. నియోజకవర్గంలోని సుమారు 150 మంది టిజేఏసి ఉద్యమకారులను బృంగి ఆనంద్ కుమార్ సహకారంతో ఎమ్మెల్యే సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాలూక జెఏసి చైర్మన్ కానుగుల జంగయ్య,1969 ఉద్యమకారులు అధ్యాపకులు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి వైద్యానికి చట్టబద్ధత కల్పించాలి

- టీఎస్ ఐఎంఏ బృందాల తనిఖీలు తక్షణమే నిలిపివేయాలి
- మహా జన సమితి ఆదివాసి మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు

**భద్రాచలం, విశాలభారతి :** అనేక ఎండ్ల నుంచి వైద్యాన్ని నమ్ముకొని కుటుంబాన్ని పోషిస్తున్న ఆర్ఎంపి వైద్యులపైన టీఎస్ ఐఎంఏ బృందాలు ఆకస్మిక తనిఖీలు తక్షణమే నిలిపివేయాలని మహాజన సమితి ఆదివాసి మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కంగాల రమణకుమారి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఎంబిబిఎస్ వద్ద వైద్యం నేర్చుకుని అనేక ఎండ్ల నుంచి గ్రామాలలో ప్రజలకు వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చి ప్రజలను కాపాడి ఘనమైన



చరిత్ర కలిగిన ఆర్ఎంపి వైద్యులను ఆనాటి ప్రభుత్వాలు ఘనంగా కొనియాడాయని ఆనాడు ప్రజలకు ప్రభుత్వాలకు ఆర్ఎంపి వైద్యులే దేవుళ్ళుగా కనిపించే పరిస్థితి ఉందని ఆమె తెలిపారు, దానిని గుర్తించి వైయస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శిక్షణ తరగతులను ఏర్పాటు చేసి ప్రభుత్వ వైద్యశాలలో ఉద్యోగాలు కల్పించే విధంగా ప్రణాళికను రూపొందించారనీ దురదృష్టవశాత్తు ఆయన మరణించడం వలన ఆర్ఎంపీల శిక్షణ తరగతులు మరుగున పడిపోయిందని ఆమె ఆవేదన వ్యక్తపరిచారు. ప్రజలకు దగ్గరగా ఉండి తక్కువ ఖర్చుతో వైద్యం అందించిన ఆర్ఎంపి వైద్యులను నేడు నకిలీ డాక్టర్లు అనడం సమంజసం కాదని ఆమె పేర్కొన్నారు. ఈరోజు కుట్రపూరితంగా గ్రామీణ వైద్యులపైన విపరీతమైన దాడులు కొనసాగిస్తున్నారని ఉద్దేశపూర్వకంగా గ్రామీణ వైద్యుల పైన టీఎస్ ఐఎంఏ సభ్యులు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆమె మండిపడ్డారు.

# అమరుల ఆశయ సాధనల కోసం కృషి చేద్దాం

**వనపర్తి విశాల భారతి :** అమరవీరులను స్మరించుకుంటూ, వారి ఆశయ సాధన కోసం కృషి చేద్దామని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ ప్రజాపాలన భవన్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఎగరవేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నేటితో పదేళ్లు పూర్తయిన నేపథ్యంలో నేటికీ తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లి సోనియా గాంధీ తెలంగాణకు సపోర్ట్ చేసిన సుష్మా స్వరాజ్ ,అమలుపరిచిన మీరా కుమారి వారందరికీ వనపర్తి నియోజకవర్గం తరఫున ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇది మొదటి ఆవిర్భావ దినోత్సవం కావడంతో ఈ వేడుకలలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంది. గడిచిన 10 సంవత్సరాలు గతంలో ఉన్న ప్రభుత్వం ఉద్యమకారులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఉద్యమకారులకు నట్టేట ముంచేశారు. మొన్న జరిగిన ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ఉద్యమకారులను గౌరవించుకుంటాం ఉద్యమకారులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం జరిగింది. ఉద్యమకారులను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ మర్చిపోదు. అన్ని విధాలుగా సహకరిస్తాం కావున వనపర్తి నియోజకవర్గం



ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నంది హిల్స్ లో పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీకి ప్రత్యేకంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. వనపర్తి పట్టణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అభిమానులకు అందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మున్సిపల్ కౌన్సిలర్స్ బి వెంకటేశ్వర్లు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.





## ప్రజల పోరాటాల ఫలితంగా స్వరాష్ట్రం

- జాతీయ పతకాన్ని ఆవిష్కరించిన కమిషనర్ తరుణ్ జోషి

**రాచకొండ, విశాలభారతి :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకుని రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి ఐపీఎస్ నేరెడ్ మెట్ లోని రాచకొండ కార్యాలయంలో జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల పోరాటాలు, ఆకాంక్షలకు అనుగుణంగా స్వరాష్ట్రం ఏర్పడిందని, ప్రత్యేక రాష్ట్ర పోరాటాన్ని తాను స్వయంగా చూశానని పేర్కొన్నారు. ఈ పదేళ్లలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసుశాఖలో ఎన్నో నూతన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. మౌలిక వసతుల కల్పనతో పాటు సిబ్బంది నియామకం, శిక్షణ తరగతులు, సమర్థవంతమైన విధానాల ద్వారా నేరశాతం తగ్గిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ అడ్మిన్ ఇందిర, ఎసిపిలు ఇతర అధికారులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దశాబ్ది వేడుకల పట్ల ఎంపీడీఓ నిర్లక్ష్య వైఖరి

- జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్

**చిగురుమామిడి, విశాల భారతి :** ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సందర్భంలో చిగురుమామిడి ఎంపీడీఓ బాసం మధుసూదన్ మాత్రం నిర్లక్ష్య ధోరణితో పేలవంగా నిర్వహించారని జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ ఆరోపించారు. ఈ సందర్భంగా స్థానిక జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ మండలములోని ప్రజా ప్రతినిధులను, అధికారులను ఆహ్వానించకపోవడం, కనీస సమాచారం ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. గతములో మండల పరిషత్ కార్యాలయములో జెండా కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది, ఎంపీటీసీలు అధిక సంఖ్యలో హాజరై వైభవంగా జరిగాయన్నారు. అసలు అవతరణ దినోత్సవ వేడుకలు ఉన్నాయా లేవా అన్నట్లు నామమాత్రంగా నిర్వహించడం ప్రభుత్వ కార్యక్రమము పట్ల ఎంపీడీఓకున్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. ప్రభుత్వం కార్యక్రమాలతో పాటు పాలన అంశాలలో, విధుల నిర్వహణ పట్ల ఎంపీడీఓ స్వంత వ్యవహారంగా వ్యవహారిస్తున్నారన్నారు. ప్రజా ప్రతినిధులకు కనీస గౌరవ మర్యాదలు ఇవ్వకుండా నియంత పోకడలతో వ్యవహారిస్తున్నారన్నారు. ఆయన పని తీరును జిల్లా కలెక్టర్, మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ సమావేశములో మండల పార్టీ అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి, సుందరగిరి మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, పోటు మల్లారెడ్డి, ఎంలగందుల లక్ష్మణ్ పాల్గొన్నారు.



# అడ్డగోలుగా ఆటోల నిలుపుదల

**భద్రాచలం, విశాలభారతి:** పట్టణ అంబేద్కర్ సెంటర్ నందు అజయ్ స్వీట్ షాప్ ఎదురుగా నడిరోడ్డు మీద ఆటోలను ఆపి ప్యాసింజర్లను ఎక్కించుకుంటున్న ఆటో డ్రైవర్ షాప్ పుల యజమానులు ఆటోలను నిలపడం వలన ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంది యాక్సిడెంట్లు జరగడానికి అవకాశం ఉంది అడ్డాల వద్ద ఆటోలని తెలపండి అని ఎంత చెప్పినా వినకుండా అడిగిన వాళ్లతో గొడవలకు దిగి విచక్షణారహితంగా గుంపులు గుంపులుగా వచ్చి మంచి చెప్పిన వాళ్లపైన విరుచుకు పడటం పట్టణంలో ఉన్న కొంతమంది ఆటో డ్రైవర్ల పనితీరు కనిపిస్తా ఉంది. ఆటో వాళ్లకు ట్రాఫిక్ ఎస్ఐ ఎన్ని అవగాహన సదస్సులు పెట్టిన నిబంధనలకు విరుద్ధంగా ఆటోలు నిలపవద్దని హెచ్చరించిన దున్నపోతు మీద వర్షం కురిసిన చందంగా ఆటో డ్రైవర్లు వ్యవహార శైలి అనిపిస్తుంది. ఎంత స్పీడ్ మీద పోయిన ఆటో అయినా రోడ్డు పక్కన ప్యాసింజర్ కనిపిస్తే చాలు ఉన్నపాళంగా టర్నింగ్ కొట్టేస్తున్నారు దాని వలన వెనక



వస్తున్న వాహనదారులు సడన్గా బ్రేకులు వేయటం లేదంటే తప్పించే ప్రయత్నం చేయడం వలన భద్రాచలం పట్టణంలో అనేక యాక్సిడెంట్లకు దారితీస్తున్నాయి. ఆటో డ్రైవర్ల అధిక స్పీడు వెంటనే వెనుకా ముందు చూడకుండా టర్నింగ్ కొట్టేయడం వలన అనేక ఆక్సిడెంట్లకు కారణం అవుతున్నారు ఆటోలను నడిరోడ్డున ఆపి కస్టమర్లను ఎక్కించుకోవడం పరిపాటిగా మారింది ఎవరన్నా అడిగితే వారి పైన ఇరుచుకుపడటం ఏం చేసుకుంటారో చేసుకో పో అని బెదిరీయడం ఫోన్ చేసుకుని బ్యాచ్ లను కూడా కట్టుకొని కొట్టిన సంఘటనలు కో కొల్లలుగా జరుగుతున్నాయి. కొంతమంది ఆటో డ్రైవర్లు పట్టపగలే తాగి డ్రైవింగ్ చేయడం విచక్షణ కోల్పోయి ఆటోలో ప్రయాణించే వారి పైన ఎక్కువ మొత్తంలో డబ్బులు వసూలు చేయడం ఇవ్వనంటే నోటికి వచ్చినట్లు తిట్టడం వంటి సంఘటనలు అక్కడక్కడ చోటు చేసుకుంటున్నాయి ఆటోలను వారి వారి అడ్డాల వద్దనే ఉంచి బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రయాణికులను సురక్షితంగా వారి ప్రదేశాలకు తరలించాలని ప్రజలు కోరుతున్నారు. రోడ్డుకు అడ్డంగా ఆటోలను నిలిపి ట్రాఫిక్ కి అంతరాయం కలిగిస్తున్న వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, డ్రైవర్ లైసెన్స్ ని రద్దు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



## కురవిలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

**కురవి విశాలభారతి :** మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వీరభద్రం జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రం ఆవిర్భవించి పది సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మన ప్రభుత్వం శతాబ్ది ఉత్సవాలు జరుపుతోందని తెలిపారు. రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు రాజేంద్ర కుమార్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రజినీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి అవిరే మోహన్ రావు, మండల ఉపాధ్యక్షుడు లింగ్య నాయక్, అయ్యగారి పల్లి గ్రామ అధ్యక్షులు దొంగల జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య తెలంగాణ కోసం పోరాడుదాం



**మహబూబాబాద్, విశాలభారతి :** తెలంగాణ 10వ వార్షికోత్సవం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అమరుల స్తూపం వద్ద అమరులకు నివాళులర్పించిన అనంతరం జరిగిన మీడియా మిత్రుల సమావేశంలో సిపిఐ (ఎంఎల్ ) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ మండల వెంకన్న ప్రసంగిస్తూ.. త్యాగాల ద్వారా ఏర్పడిన తెలంగాణకు 10 సంవత్సరాల నిండినవి నీళ్లు, నిధులు, నియామకాల తో పాటు ప్రజాస్వామిక విలువలు, మానవ హక్కులు, ఆత్మగౌరవం ద్వేయంగా సాధన ఉద్యమంలో సబ్బండ వర్గాలు పార్టీలకతీతంగా తమ శక్తి వంచన లేకుండా పోరాడారు. దాని ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిన్నర సంవత్సరాల పాటు నియంతృత్వ పాలన కొనసాగింది. భూమాపి యాలదే రాజ్యం అయింది, మానవ హక్కులు హరించబడ్డాయి. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హలావత్ లింగ్యా, ఎస్ కే బాబు, సామ పాపయ్య, తెలబోయిన లక్ష్మయ్య, పర్వత కోటేష్, తెలబోయిన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉంది

**– డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్**

**సూర్యాపేట, విశాలభారతి :** అమరుల త్యాగం, ఆరు దశాబ్దాల పోరాటం, తెలంగాణ తల్లి సోనియా గాంధీ ఆశీర్వాదం తో ఏర్పాటయిన తెలంగాణ రాష్ట్రములో దశాబ్ది ఉత్సవాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుపుకోవడం సంతోషంగా వుందని సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం లో జరిగిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆయన ఎగురవేశారు. అనంతరం కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి, సీనియర్ టిపిసిసి ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ఆవశ్యకతను 1996 లోనే కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి తెలియజేశారని అన్నారు.



తెలంగాణ రాష్ట్రం కోసం తన ఎమ్మెల్యే పదవికి రాంరెడ్డి దామోదర్ రెడ్డి రాజీనామా చేశారని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ ఆలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కౌన్సిలర్ లు అనంతుల యాదగిరి, రాపర్తి శ్రీనివాస్, వేములకొండ పద్మ, పార్టీ నాయకులు చింతమల్ల రమేష్, వీరన్న నాయక్, కొండపల్లి దిలీప్ రెడ్డి, చిలుముల సునీల్ రెడ్డి, జాటోతు మకట్ లాల్, గాజుల రాంబాయమ్మ, పోలబోయిన నర్సయ్య యాదవ్, ఆలేటి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగం ఎన్నటికీ మరువం

- అమరులకు ఘనంగా నివాళులు
- జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

**సూర్యాపేట, విశాలభారతి :** తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరుల త్యాగాలు మరువలేనివని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. ఆదివారం రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) ఆవరణలో ఉత్సవాలను యినంగా నిర్వహించారు. ముందుగా మహెూద్యమంలో పాలుపంచుకున్న వారందరికీ అభినందనలు తెలుపుతూ, ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరిస్తూ స్థూపం వద్ద ఘనంగా కలెక్టర్, ఎస్పి, అదనపు కలెక్టర్లు నివాళులర్పించారు. తెలంగాణ జాతీయ పతాకావిష్కరణ గావించిన అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్



మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం సాగిన మహెూద్యమంలో పాలుపంచుకున్న వారందరికీ అభినందనలు తెలిపారు. ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరించారు. కార్యక్రమంలో ఎస్పీ రాహుల్ హెగ్డే,ట్రైనీ ఎఎస్పీ రాజీవ్ మీనా, అదనపు కలెక్టర్లు సి.హెచ్. ప్రియాంక, బి.ఎస్. లత, సి.ఈ.ఓ అప్పారావు, డిఆర్డీఓ మధుసూదన్ రాజు, డి.ఎఫ్.ఓ సతీష్ కుమార్, ఆర్.డి.ఓ వేణు మాధవ్, జిల్లా అధికారులు , ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల ఆకాంక్షలు ప్రభుత్వం నెరవేర్చాలి

**– ఆర్ఎన్ శంకర్**

**విశాలభారతి,హైదరాబాద్ :** తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్న ఓయూ విద్యార్థి నేతలకు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఆహ్వానించడం పట్ల ఓయూ విద్యార్థి నేత ఆర్ఎన్ శంకర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం దశాబ్ది వేడుకలకు ఆహ్వానించడం ఉద్యమకారులకు దక్కిన గుర్తింపుగా పేర్కొన్నారు. స్వరాష్ట్ర ఆవిర్భావ పోరాటంలో భాగం అయినందుకు గర్వంగా ఉందని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఏర్పడ్డ తెలంగాణలో దాని లక్ష్యాలు నెరవేర్చాలని అన్నారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

- జిల్లా ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు జిల్లా ఎస్పీ

**నల్లగొండ, విశాలభారతి :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ దాసరి హరిచందనతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రం ఏర్పడి 10సం.లు పూర్తి అయిన సందర్భంగా జిల్లా ప్రజలకు అధికారులకి, సిబ్బందికి శుభాకాంక్షలు తెలుపుతూ ఎందరో అమరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన స్వరాష్ట్రంలో జిల్లా ప్రజలకు పోలీసు శాఖ మరింత సమర్థవంతంగా సేవలందిస్తూ



ముందుకు సాగుతుందని అన్నారు.అనంతరం జిల్లాలో విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన అధికారులు ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్, ఏ.ఆర్.యస్.ఐ జంగయ్య హెడ్ కానిస్టేబుల్ లక్షమయ్య లకు సేవ పథకాలు, ఏ.ఆర్.ఎస్.ఐ ప్రభాకర్,హెడ్ కానిస్టేబుల్స్ సుదర్శన్ చారి, విజయ శేఖర్ లకు ఉత్తమ పోలీస్ సేవా పథకాలను కలెక్టర్ చేతుల మీదుగా ప్రధానం చేశారు.అంతకుముందు క్లాక్ టవర్ చౌరస్తా లోని అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ తో కలిసి అమరులకు నివాళులర్పించారు. అనంతరం సిబ్బంది సంక్షేమమే లక్ష్యంగా జిల్లా పోలీసు కార్యాలయంలో సిబ్బంది కి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని వసతులు కలిగి ఏర్పాటు చేసిన కన్స్యూమర్ స్టోర్ ను పునర్నిర్మాణం చేసి ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమాలలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ ,ఎస్బి డిఎస్పీ రమేష్,నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి, ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్,సిఐలు, ఆర్.ఐలు,యస్.ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చిట్యాల, విశాలభారతి: వట్టిమర్తి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-07 ఎస్ఎస్ సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి హెచ్.ఎం మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు బురహారుద్దీన్, రవీందర్ రెడ్డి, అచ్చయ్య, సుందరయ్య, సాగర్ల సత్తయ్య, పద్మ, శైలజ, ముఖ్య అతిథులుగా హాజరవడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులు తమ బాల్యంలో జరిగిన మధురానుభూతులను గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమంలో సాగర్ల నరేష్ యాదవ్, నర్రా శ్రీకాంత్ రెడ్డి, జాల రమేష్, రాచకొండ వెంకటేష్, నాగాటి విష్ణు, పావని, సరిత, ప్రశాంతి, స్వాతి, సుకన్య, జ్యోతి, మీనాక్షి, మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం



**చిట్యాల, విశాలభారతి :** కొట్లాడి సాధించిన తెలంగాణ రాష్ట్రంలో ఆనంద, ఉద్వేగ భరిత క్షణాల్లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్యాల మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. చిట్యాల పోలీస్ స్టేషన్ లో సీఐ కైగూరి నాగరాజు జాతీయ పతాక ఆవిష్కరణ చేసి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల పోరాట ఫలితమే తెలంగాణ అవతరణ దినోత్సవం వారి ఆశలకు అనుగుణంగా కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ డి. సైదాబాబు, ఎస్ ఐ -2 లింగయ్య, ఎఎస్ఐ జాన్ రెడ్డి,కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

**ఆర్మూర్‌లో...**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఆర్మూర్ నియోజకవర్గంలో గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించారు. అనంతరం జాతీయ జెండాను ఎగరవేశారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించి పదేళ్లు పూర్తయి 11వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంలో రాష్ట్ర అవతరణ వేడుకలను నిర్వహించారు. నందిపేట్ మండలంలోని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మంద మహిపాల్, పెంట ఇంద్రుడు,దూడ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పోరాటంలో పోలీసుల పాత్ర కీలకం

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ



వనపర్తి విశాల భారతి: తెలంగాణ ఉద్యమంలో పోలీసుల పాత్ర కీలకమని జిల్లా ఎస్పీ రక్షితకే మూర్తి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ రక్షిత కె మూర్తి మాట్లాడుతూ... 2014, జూన్ 2న, అధికారికంగా ఏర్పడిందనీ తెలంగాణ రాష్ట్రం నేటితో పదేళ్లు పూర్తి చేసుకుందన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందడంలో పోలీసుల పాత్ర ఎంతో ఉందని, సమాజంలో ప్రశాంత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ సిబ్బంది మనస్ఫూర్తిగా కర్తవ్య నిర్వహణ చేయాలని, సంఘ విద్రోహుల పట్ల కఠినంగా ఉంటూ, సాధారణ ప్రజలకు భరోసా కల్పిస్తూ ఎలాంటి వివక్ష లేకుండా ప్రజలందరికీ ఒకే రకమైన సేవలు అందించాలని మరియు అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో మరింత బాధ్యతగా పనిచేసి , రాష్ట్రంలోనే వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ ఎస్పీ (%ూ=%) శ్రీ వీరా రెడ్డి, వనపర్తి డిఎస్పి జె వెంకటేశ్వరరావు , %ణజ=దీ% , డిఎస్పి కృష్ణ కిషోర్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీ ముని, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీ అప్పలనాయుడు, శ్రీనివాస్ ఇన్స్పెక్టర్ల లు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది హాజరయ్యారు.



## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**దేవరుప్పుల, విశాలభారతి :** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో భాగంగా పది వసంతాలు పూర్తి చేసుకొని పదకొండవ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జాతీయ జెండాను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించిన మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గొల్లపల్లి గ్రామ ప్రధాన రహదారి ఆవరణలో తెలంగాణ మలిదశ ఉద్యమ విద్యార్థి తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల బిసి, ఎస్సిసెల్ అధ్యక్షులు కాడబోయిన గణేష్, ఇనుముల నాగరాజు,కాశోజు శ్రీకాంతాచారి తండ్రి వెంకటా చారి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పుల సురేష్ బాబు, బోనగిరి యాకస్వామి, కాసారపు ధర్మారెడ్డి, దావేర అనిల్ కుమార్, పులిగిళ్ళ వెంకన్న యువజన నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు తగిన గౌరవం లభించింది

**– దేవరాయ సాయిలు, అక్కిరెడ్డి శ్రీను**



**పాలకుర్తి, విశాలభారతి :** కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ ఉద్యమకారులకు తగిన గౌరవం లభించిందని వైహెచ్పీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాయ సాయిలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అక్కిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మల్లంపల్లి గ్రామంలో జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం వారు మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉద్యమకారులు అవమానాలకు గురయ్యారని అన్నారు. యుద్ధనౌక గద్దర్ లాంటి వ్యక్తులకు కేసీఆర్ కనీసం అపాయింట్మెంట్ కూడా ఇవ్వలేదన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఉద్యమకారులకు తగిన గుర్తింపునిచ్చిందని అన్నారు. అందుకు ప్రముఖ కవి, ఉద్యమకారుడు అందెశ్రీ గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించడం నిదర్శనం అన్నారు. ఉద్యమకారులను గుర్తించి 125 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు, వివిధ పార్టీలకు చెందిన చింతం సురేందర్, మద్దికుంట్ల వెంకన్న, పురుమ రఘుపాల్ రెడ్డి, తాళ్లపల్లి ఆగయ్య, జి మల్లేష్ పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**– పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు**



**చౌటుప్పల్, విశాలభారతి :** పట్టణ కేంద్రంలోని జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలను పట్టణ పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు జాతీయ పథకాన్ని ఎగురవేసి ఘనంగా వేడుకను నిర్వహించారు. తదనంతరం మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ జయ జయహే తెలంగాణ అనే గీతాన్ని స్మరించుకుని, తెలంగాణ రాష్ట్రం సాధించడం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను స్మరించుకొని అమరుల బలిదానాలను చూసి చలించిన తల్లి సోనియమ్మ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసినందుకు ఈ రోజు నూతన మున్సిపాలిటీగా చౌటుప్పల పట్టణాన్ని ఏర్పాటు చేయడంలో భాగంగా పట్టణాని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూన్న మున్సిపాలిటీ కార్మిక సిబ్బందికి,అధికారులకి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎన్ వెంకటేశ్వర నాయక్,వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ కొరగొని లింగస్వామి, కొయ్యడ సైదులు, పోలోజు శ్రీధర్ బాబు, సందగల్ల విజయ సతీష్ పాల్గొన్నారు.

**పాలకీడులో :** మండలంలో తెలంగాణ రాష్ట్రం అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి భూక్యా గోపాల్ నాయక్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీదేవి, పోలీసు స్టేషన్ లో ఎస్ఐ లక్ష్మి నరసయ్య, ఇతర శాఖల కార్యాలయాల్లో అధికారులు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేక అధికారులు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జీ.లక్ష్మి, జడ్పీటిసి మాలోత్ బుజ్జీ మోతిలాల్ నాయక్,ఎంపీఓ దయాకర్, ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షులు మీసాల ఉపేందర్, ఎంపిటిసి లు పిన్నెల్లి ఉపేందర్ రావు, దొంగల వెంకటయ్య, బాణోత్ విజయ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా ఎంఎస్ చాంపియన్స్

- రన్నర్ గా నిలిచిన వరాలు స్పార్టన్స్ జట్టు
- విజేతలకు బహుమతుల ప్రదానం



**పటాన్ చెరు, విశాలభారతి :** కేబీఎన్ యంగ్స్టర్స్ అధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 4వ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. పటాన్ చెరు పట్టణంలోని మైత్రి మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఈ క్రికెట్ పోటీల్లో మొత్తం 32 జట్టులు పాల్గొన్నాయి. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో పటాన్ చెరు పట్టణానికి చెందిన ఎంఎస్ చాంపియన్స్ జట్టు ఇస్నాపూర్ ప్రాంతానికి చెందిన వరాలు స్పార్టన్స్ జట్టుపై విజయం సాధించి విన్నర్ జట్టుగా నిలిచి ట్రోఫీని కైవసం చేసుకుంది. దీంతో వరాలు స్పార్టన్స్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ పోటీల్లో విన్నర్ జట్టుకు రూ.55,555/-, రన్నర్ జట్టుకు రూ.33,333/-నగదు బహుమతులతో పాటు ట్రోఫీలను అందజేశారు. క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముహమ్మద్ లియాఖత్ అలీ, ఫహీం ఇక్బాల్, మోయిజ్ ఉర్ రహ్మాన్, హనుమంత్ రెడ్డి, మునవ్వర్ హుస్సేన్ పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కోరారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు వజాహత్ అలీ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# పదేళ్ల కెసిఆర్ పాలనలో తెలంగాణ ధ్వంసం

– ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సోనియా గాంధీ
– మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్.



**ఎల్బీనగర్ విశాలభారతి :** తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలను పురస్కరించుకొని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ గన్ పార్క్ లోని అమరవీరుల స్తూపం వద్ద నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సోనియా గాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల తర్వాత అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ఉత్సవాలను నిర్వహిస్తున్న ఘనత తమదని పేర్కొన్నారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో తెలంగాణ ధ్వంసం అయిందన్నారు. రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం దోచుకున్నది సరిపోక.. ఢిల్లీ వెళ్లి లిక్కర్ స్కామ్ లో ఇరుక్కున్నారని ఆరోపించారు. లిక్కర్ స్కామ్ లో ఇరుక్కున్న కవిత కూడా.. జై తెలంగాణ అంటూ నినాదించడం సిగ్గుచేటు అన్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడినవాళ్ళు జై తెలంగాణ అనే అర్హత లేదన్నారు. తెలంగాణ ఉద్యమం శాంతియుతంగా జరుగుతుండగా కెసిఆర్, హరీష్ రావులు ప్రజలను రెచ్చగొట్టడంతోనే ఆత్మ బలిదానాలు జరిగాయని ఆ బలిదానాలకు మామా అల్లుళ్లే కారణమని ఆరోపించారు. క్విట్ ఇండియా ఉద్యమం లాగా ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని కాంగ్రెస్ నేతృత్వంలో కొనసాగిందని సోనియా గాంధీ ప్రజల ఆకాంక్షను గుర్తించి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. పార్లమెంటులో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టిన సమయంలో కెసిఆర్ పత్తా లేదన్నారు. రాజ్యసభలో కెసిఆర్ పార్టీకి ఒక్క సీటు కూడా లేదన్నారు. కానీ తెలంగాణ ఇస్తామని ఇచ్చిన మాట ప్రకారం సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందన్నారు. 10 ఏళ్ల పాటు ప్రజలు అధికారం ఇచ్చినా కెసిఆర్ దుర్మార్గ పాలనలో ఆత్మ బలిదానాలు ఆగలేదన్నారు. ఉద్యమప్పుడు ప్రజలను రెచ్చగొట్టి బలిదానాలకు కారణమైన కెసిఆర్.. అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఉద్యోగాలు ఇవ్వకుండా యువత బలిదానాల కారణమయ్యాడని ఆరోపించారు. అమరవీరుల కుటుంబాలను, ఉద్యమకారులను పట్టించుకోలేదని.. శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ కు కనీస గుర్తింపు ఇవ్వలేదని ఆరోపించారు.



## ఎండిపోతున్న ప్రకృతి వనం

**అనంతగిరి, విశాలభారతి :** మండలంలో పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేసి చేతులు దులుపుకొన్నట్లు ప్రస్తుతం అధికారుల తీరు కనిపిస్తుంది. పల్లె ప్రకృతి వనాలు కొన్ని గ్రామాల్లో ఆహ్లాదాన్ని పంచుతుంటే మరికొన్ని గ్రామాల్లో మొక్కలు ఎండిపోయి దర్శనమిస్తున్నాయి. పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంతో సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం తెల్ల బండ తండా గ్రామంలో పల్లె ప్రకృతి వనం మొక్కలను నాటి చేతులు దులుపుకున్నారు. గ్రామాలకు ప్రకృతి వనం పచ్చదనాన్ని స్వేచ్ఛ వాయువును ఇచ్చే విధంగా పల్లె ప్రకృతి వనని ఏర్పాటు చేయడం జరిగింది. కానీ వాటిని పట్టించుకోకపోవడంతో పల్లె ప్రకృతి వనం ఎండిపోతున్నాయి. పల్లె ప్రకృతి వనంలో చెట్లకు నీళ్లు పోసి వాళ్లే లేరు. గ్రామ పంచాయతీలకు నీటి ట్యాంకరు ఉన్నా కూడా చెట్లకు నీరు ఉపయోగపడడంతో ఎండిపోతున్నాయి. అదెలా ఉంటే పల్లె ప్రకృతి వనం అనేది పచ్చదనాన్ని గ్రామాల్లో పల్లె ప్రకృతి వనం అందంగా కనిపించేలా ఉంటుంది. కానీ అధికారుల నిర్లక్ష్యంతో ప్రకృతి వనాన్ని కనీస ఫినిషింగ్ కూడా లేకుండా పల్లె ప్రకృతి వనం బోర్డును కూడా లేని పరిస్థితి జరిగిందని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- తెలంగాణ ఇచ్చినా తల్లి సోనియా గాంధీకి పాలాభిషేకం
- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్

**చిన్నగుడూరు,విశాలభారతి :** స్థానిక మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ చిన్నగుడూరు మండల అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు, టౌన్ అధ్యక్షులు బత్తెం రమేష్ ముదిరాజ్ ల ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ హాజరు అయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ చిన్నగూడూరు ఉద్యమాల గడ్డ అని ప్రత్యేక రాష్ట్రం సాధన కోసం ఈ గడ్డ నుంచే మొదటి వరుసలో నా తెలంగాణ కోడి రతనాల వీణ అని వెలిగితే చాటిన మహాకవులు జన్మించిన పుణ్యస్థలమని పోరాటాల స్ఫూర్తితో ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నం అన్నారు. అదేవిధంగా మన చిన్నగూడూరు మండలాన్ని కూడా పోరాడే సాధించుకున్నామని గుర్తు చేశారు. అనంతరం మహాకవులు దాశరధి కృష్ణమాచార్యులు, రంగాచార్యుల విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీకి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, మండల ప్రధాన కార్యదర్శి సుధాగానీ నాగేష్, సీనియర్ నాయకులు రంగారెడ్డి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



**నడిగూడెం, విశాలభారతి :** మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో వాడవాడన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండలంలో అన్ని గ్రామాల్లో తెలంగాణ దశాబ్ది ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ తెలంగాణలో ప్రజలకు ప్రభుత్వం ప్రజాపాలన అందిస్తుందని ప్రజాపాలనలో ప్రజలందరూ సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. సంక్షేమ పథకాలు ప్రజలందరికీ చేరేలా తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, ఎంపిటిసి లు గుండు శ్రీను, గోలి సునీతా వెంకటేశ్వర్లు, నాయకులు దేవబత్తిని రమేష్ ప్రసాద్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దున్నా శ్రీనివాస్, మాజీ సర్పంచి చిల్లంచర్ల సత్యానారాయణ, ఆర్ఐ గోపాలరావు, కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్ది కాలంలో అద్భుత ప్రగతి



- కేసిఆర్ నాయకత్వం తెలంగాణకు ఆవశ్యకం
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో

**పటాన్ చెరు,విశాలభారతి :** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పోరాడి సాధించుకున్న తెలంగాణలో గత దశాబ్ది కాలంలో పటాన్ చెరు నియోజకవర్గాన్ని అభివృద్ధి ప్రతీకగా తీర్చిదిద్దామని, రాబోయే రోజుల్లో రాష్ట్రానికి తిరిగి కెసిఆర్ నాయకత్వం ఆవశ్యకత ఎంతో ఉందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని..పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి కార్యాలయం, మార్కెట్ కమిటీ కార్యాలయం, ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయాల ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణల కార్యక్రమానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలోని సబ్బండ వర్గాలను ఏకతాటిపై నిలిపి..స్వరాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ సాధించుకున్న తెలంగాణను అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలిపారని తెలిపారు. ఇందుకు అనుగుణంగా పటాన్ చెరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు ప్రతి కుటుంబానికి ఆర్థిక స్వావలంబనను అందించడం జరిగిందని తెలిపారు. విద్యా వైద్యరంగంలో వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టి, పేదవాడికి కార్పొరేట్ వైద్యం అందించడంతోపాటు ప్రతి విద్యార్థికి ఉచితంగా కేజీ నుండి పీజీ వరకు విద్యను అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్..

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, బిఆర్ఎస్ పార్టీ సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# త్యాగాల ఫలితమే తెలంగాణ

❑ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**ఇబ్రహీంపట్నం , విశాలభారతి :** అమరవీరుల త్యాగాల పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ని పురస్కరించుని ఆదివారం ఇబ్రహీంపట్నం చెరువు కట్టపై ఉన్న అమరవీరుల స్థూపానికి ఘన నివాళులు అర్పించి వారి త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం క్యాంపు కార్యాలయం (ప్రజా భవన్) లో ఏర్పాటు చేసిన జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ భావితరాలు తెలంగాణ అమరుల ను పూర్తిగా తీసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అమరుల త్యాగాల ఫలితమే ఈ తెలంగాణ రాష్ట్రమని పేర్కొన్నారు. 60 ఏళ్ల తెలంగాణ ఆకాంక్ష ని నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధి దే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి , వైస్ చైర్మన్ బర్ల మంగ జగదీష్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి , రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గుండెమోని జయమ్మ మల్లేష్ , యాచారం వైస్ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి , మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు , బి.యన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి , ఆరుట్ల మాజీ సర్పంచ్ కొంగరి విష్ణువర్ధన్ రెడ్డి , నాయకులు మూడేడ్ల వెంకట్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.



## రూ.12 కోట్లు గోవిందాపురం పెదవాగులో గోవిందేనా?

**పినపాక, విశాలభారతి :** దాదాపు 12.5 కోట్ల రూపాయల వ్యయంతో పినపాక - కరకగూడెం మండలాల సరిహద్దుల్లో గోవిందాపురం - బంగారుగూడెం నడుమ పెద్దవాగు పై చెక్ డ్యామ్ నిర్మాణానికి పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేశారు. వాగులో వృథాగా పోతున్న నీటిని నిల్వ చేసి భూగర్భజలాల పెరుగుదలతో పాటు వ్యవసాయరంగం అభివృద్ధికి చెక్ డ్యామ్ ఉపయోగపడేలా నిర్మాణం కొనసాగాలి. పెద్ద వాగుపై నిర్మిస్తున్న చెక్ డ్యామ్ పనుల్లో నాణ్యత లేమి కొట్టొచ్చినట్టుగా కనబడుతున్నది. అధికారుల పర్యవేక్షణ కొరవడిన కారణంగానే సంబంధిత కాంట్రాక్టర్ పనులను నాణ్యత గా చేయడం లేదని రైతులు చెబుతున్నారు.అడుగు భాగంలో మట్టి గట్టితనాన్ని బట్టి డ్యామ్ ను నిర్మించాల్సి ఉంటుంది. అలాకాక నిర్మిస్తే చెక్ డ్యామ్ కుంగిపోయి ముక్కలయ్యే ప్రమాదం కూడా ఉంటుంది. ఈ చెక్ డ్యామ్ నిర్మాణంలో ఇవేమీ పట్టించుకోవడం లేదనేది చుట్టుపక్క పొలాల రైతుల ఆవేదన. పని కన్నా పైసలు ముఖ్యంగా భావించి ఎలాగో అలా పని పూర్తి చేసి చేతులు దులుపుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు నిర్మాణాన్ని చూసిన వారికి ఇట్టే అర్థం అవుతుంది. చెక్ డ్యామ్ నిర్మిస్తున్న ప్రదేశం నీటి నిలువకు అనుకూలమైన ప్రదేశం కాదని, దీని వలన మంచి కంటే రైతులకు చెడు మాత్రమే జరుగుతుందని ప్రజలలో చర్చ జరుగుతుంది.

## బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



**తొర్రూరు, విశాలభారతి :** భారతీయ జనతాపార్టీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏ ఒక్కరి వల్ల రాలేదని, 1200మంది అమరవీరుల బలిదానం, సబ్బండ వర్గాల వీరోచిత పోరాటం వల్ల సాధ్యం అయిందని తెలిపారు. బీజేపి గల్లీ నుండి ఢిల్లీ వరుకూ ఒకే మాట ఒకే బాట గా నిలిచింది అని, సుష్మాస్వరాజ్ పార్లమెంట్ లో ప్రతిపక్ష నేతగా తెలంగాణ ప్రజల పక్షాన నిలబడి పోరుబాట పట్టి పార్లమెంట్ లో తెలంగాణ బిల్లు ఆమోదం పొందే వరకు పోరాటం చేయడం వల్ల తెలంగాణ స్వప్నం సాకారం అయిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పైండ్ల రాజేష్, గడల శేఖర్, గట్ల భరత్, కాగు నవీన్, గంధం రాజు,గట్టు రాంబాబు, విష్ణు వర్ధన్ చారి, నడిగడ్డ సందీప్,పప్పుశెట్టి సంతోష్, శ్రీనాథ్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**విశాలభారతి, ఇబ్రహీంపట్నం :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని రాగన్నగూడ జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 2008-09 పదవ తరగతి చదివిన విద్యార్థులు ఒక చోటుకు చేరి గత జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. 15 ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చదువు చెప్పిన గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించి, బొకేలు అందజేశారు. అందరితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఎంతోమందికి విద్యాబుద్ధులు నేర్పించి, ఉన్నతంగా తీర్చిదిద్దిన గురువులను సన్మానించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తేరెజమ్మా, విక్టోరియా, హేమలత, భారతి, అంబిక, పూర్వ విద్యార్థులు శివ కుమార్, వినోద్, మధు, నాగేష్, రాజేష్, శివ, ఉపేందర్, సురేష్, నరేష్, గణేష్,సాయి, సుధాకర్, ఉదయ్, కవిత, రజిత,పల్లవి, రాధిక, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

తెలంగాణ రాష్ట్ర ఏర్పడి దశాబ్ద గడచిన సందర్భంగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కె.పీ.హెచ్.బి. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి జాతీయ జెండా ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పగడాల శిరీష బాబురావు మాజీ కార్పొరేటర్ బాబురావు, సురేష్ రెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## అమరుల త్యాగాలను స్మరిస్తూ

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి పులా మాల వేసి, అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్లాపూర్ కార్పొరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి, మీర్పేట్ - హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## దొడ్డి దారిన పుస్తకాల అమ్మకం

- శ్రీ చైతన్య స్కూల్ నిర్వాకం




**భద్రాచలం, విశాలభారతి :** పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి గుట్టు చప్పుడు కాకుండా పుస్తకాలను విక్రయిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ స్కూళ్లలో పుస్తకాలు, షూలు, బెల్టులు, యూనిఫామ్ అమ్మవద్దని నిబంధన విధించిన ప్రభుత్వ ఆదేశాలను బేకాత్రుచేసి శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం సంపాదన ధ్యేయంగా అత్యధిక లాభాల కోసం దొడ్డిదారిన గుట్టు చప్పుడు కాకుండా ఇక్కడే విద్యార్థులకు అన్ని రకాల మెటీరియల్ ను విక్రయించటం వలన విద్యార్థి తల్లిదండ్రులకు ఈ రేట్లు భారంగా మారుతున్నయని తల్లిదండ్రులు బాధను వ్యక్తం చేస్తున్నారు. శ్రీ చైతన్య స్కూలు యజమాన్యం రాజుపేట కాలనీలో ఒక గోడౌన్ మెయింటెనెన్స్ చేస్తూ విద్యార్థులకు సంబంధిత మెటీరియల్స్ గోడౌన్ లో ఉంచి రహస్యంగా అమ్మకాలు మొదలుపెట్టింది. ఈ వ్యవహారంపై తక్షణమే సంబంధిత అధికారులు ఈ గోడౌన్ సీజ్ చేయాలని శ్రీ చైతన్య యాజమాన్యం స్కూల్ పై చర్యలు తీసుకోవాలని అత్యధిక ఫీజులు నియంత్రించాలని విద్యార్థి తల్లిదండ్రులు కోరుతున్నారు

## ఘనంగా దశాబ్ది ఆవిర్భావ దినోత్సవం

**పాలకీడు, విశాలభారతి :** ఎందరో విద్యార్థులు మహానుభావులు త్యాగ ఫలితం వల్ల ఏర్పడ్డ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నామని, అలాంటి త్యాగధనుల ప్రాణ త్యాగాలను ప్రతీ ఒక్కరూ ఎప్పటికీ స్ఫూర్తిగా తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ పాలక వీడు మండల అధ్యక్షులు కిష్టిపాటి అంజిరెడ్డి తెలిపారు.

# ప్రభుత్వం నిజమై ఉద్యమకారులను గుర్తించాలి

**శాలిగౌరారం, విశాలభారతి :** తుంగతుర్తి నియోజకవర్గంలో ఉద్యమకారులను ఏ ప్రాతిపదికన గుర్తించారో కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని ,తెలంగాణ ఉద్యమకారులు వేముల అందీప్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం



వేముల అందీప్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తుంగతుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా అనేకమంది ఉద్యమకారులు జైలు జీవితం గడిపి, ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించినటువంటి వారిని గుర్తించకుండా ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన దశాబ్ది తెలంగాణ ఉత్సవాలకు నియోజకవర్గ వ్యాప్తంగా 56 మందిని గుర్తించడం ,56 మంది పేర్లను ప్రభుత్వానికి నియోజకవర్గంలో నుంచి అధికారులు పంపడం పట్ల అభ్యంతర వ్యక్తం చేస్తున్నామని ,అసలైన ఉద్యమకారులను గ్రామ గ్రామాన గుర్తించి గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు ఉద్యమకారులను ఆదుకోవలసిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉందన్నారు. ఉద్యమకారులను ఆదుకుంటామని ఉద్యమకారుల పేర్లు చెప్పి అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు అధికారం చేపట్టిన తర్వాత ఉద్యమకారులను విస్మరిస్తుందని, కేసీఆర్ బాటలోని కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని అదే తరహాలో ముందుకు వెళ్తే కాంగ్రెస్ కు ఉద్యమకారులు తగిన బుద్ధి చెబుతారన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**శేరిలింగంపల్లి,విశాలభారతి :** ఆదివారం బిహెచ్ఎల్ టౌన్షిప్ లో గల శిరిడీ సాయిబాబా దేవాలయ కమ్యూనిటీ హాల్ లో స్టార్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్,ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో 140 మందికి ఎత్తు,బరువు,రక్తపోటు, షుగర్,పల్స్,దంత, ఎముకల పరీక్షలతో పాటు ఈసీజీ%ఎ% మొదలగు పరీక్షలు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ ఆదిత్య కార్డియాలజిస్ట్ మాట్లాడుతూ మారిన జీవనశైలిలో పర్యావరణంలో వస్తున్న అనేక మార్పుల వల్ల ప్రజలు అనేక వ్యాధులకు గురవుతున్నారు అని అన్నారు.ప్రతి ఒక్కరు నిత్యం వ్యాయామం,యోగ,ధ్యానము, నడక వంటివి కనీసం 40 నిమిషాలు చేయాలి.సాధ్యమైనంత వరకు తాజా ఆకుకూరలు,సీజనల్ ఫ్రూట్స్,పాలు,చేపలు, గ్రుడ్లు,తృణధాన్యాలు, డ్రై ఫ్రూట్స్




వంటి పౌష్టికాహారం తీసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీహెచ్ఎల్ కమిటీ సభ్యులు గుప్తా, ఫణీందర్, మాధవరావు, విఠల్,ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్, పాలం శ్రీను, ధర్మసాగర్, నాగమణి,భాస్కర్, శాంతకుమారి,తార, లతాగుప్త,స్టార్ హాస్పిటల్ సిబ్బంది డాక్టర్ అభి,డాక్టర్ అనిత,డాక్టర్ నవీన్ జక్కుల, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అభివృద్ధి చెందాలి : బండి రమేష్



**విశాలాభారతి,కూకట్ పల్లి :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది ఉత్సవ వేడుకలు ఆదివారం కూకట్పల్లి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో అల్లాపూర్, మూసాపేట్, భరత్ నగర్ పలు ప్రాంతాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. భరత్ నగర్ లో ఏర్పాటు చేసిన జాతిపిత గాంధీ తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలకు బండి రమేష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సోనియా గాంధీ చిత్రపటానికి స్థానిక నాయకులతో కలిసి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేశారు. ఎన్నో ఏండ్ల తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన దేవతగా సోనియాగాంధీని అభివర్ణించారు. స్వయంకృషితో తెలంగాణ అని రంగాల్లో అభివృద్ధి



చెందాలని ఈ సందర్భంగా రమేష్ ఆకాంక్షించారు. మూసాపేటలో చున్ను పాషా ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు సత్యం శ్రీరంగం, నాగిరెడ్డి, తూము వేణు ,కర్క పెంటయ్య, పుష్ప రెడ్డి ,విట్టల్ రెడ్డి, రేష్మ ,తూము సంతోష్ ,అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో ఘనంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

- రక్త దానం చేసిన పలువురు



**మల్కాజి గిరి, విశాలభారతి :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా మల్కాజిగిరి నియోజకవర్గం జీ.కే సరస్వతి ఫంక్షన్ హాల్ లో యువ నాయకులు సాయి గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తా దాన శిబిరాన్ని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంబించారు. ఈ సందర్భంగా యువకులకు రక్త దానం చేయండి, ప్రాణ దాతలుగా నిలువండి అని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్లు మీనా ఉపేందర్ రెడ్డి, శాంతి శ్రీనివాస్ రెడ్డి, జవహర్ నగర్ కార్పొరేటర్ మురుగేష్, బి ఆర్ ఎస్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, రావుల అంజయ్య, జే ఏ సి వెంకన్న, ఉపేందర్ రెడ్డి,జీ కే హనుమంత్ రావు, చిన్న యాదవ్, మధుసూదన్ రెడ్డి ,చిందమ్ శ్రీనివాస్ , లక్ష్మణ్ యాదవ్ సాయి గౌడ్, శివ కుమార్, బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎందరో త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం

## ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం

▸▸ **జాతీయ జెండాను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ టిపిఆర్**

**పటాన్ చెరు(అమీన్ పూర్),విశాలభారతి :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని అమీన్ పూర్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి పాల్గొని, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో 14 సంవత్సరాల పాటు సుదీర్ఘ పోరాటం చేసిన అనంతరం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని అన్నారు. దశాబ్ది కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దారని ఆయన తెలిపారు. గత నాలుగు సంవత్సరాల కాలంలో అమీన్ పూర్ మున్సిపాలిటీని అభివృద్ధిలో ప్రత్యేకంగా తీర్చిదిద్దామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేస్తూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహా గౌడ్, కమిషనర్ జ్యోతి రెడ్డి, ఉపేందర్ రెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎందరో త్యాగాల ఫలితమే రాష్ట్ర ఆవిర్భావం

▸▸ **జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్.**

**కూకట్ పల్లి, విశాల భారతి :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం కూకట్ పల్లి నియోజకవర్గం లోని 5 ఫేస్ జనసేన పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం 3వ ఫేస్ టెంపుల్ బస్ స్టాప్ వద్ద జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ జెండా ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ దశాబ్దాల కల తెలంగాణ ప్రత్యేక రాష్టమని 2014 జూన్ 2న కల సాకారమైందని అన్నారు. దేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడిందని, ఎందరో మహామహుల పోరాటంలో శ్రీకాంతచారి లాంటి యువకుల ప్రాణత్యాగం ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజక వర్గం జనసేన నాయకులు, జన సైనికులు మరియు వీర మహిళలు పాల్గొన్నారు.



## అమరవీరుల త్యాగఫలం తెలంగాణ రాష్ట్రం

▸▸ **మల్ రెడ్డి రాంరెడ్డి, ముద్ధగౌని రామ్మోహన్ గౌడ్.**

**ఎల్బీనగర్ విశాలభారతి :** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి నేటికీ 10 సంవత్సరాలు పూర్తయి 11వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం చైతన్యపురి డివిజన్ సాయి నగర్ కాలనీ ఛత్రపతి శివాజీ విగ్రహం వద్ద డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ బండ సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆవిర్భావ వేడుకలలో ఎల్బీనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీ ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ , రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ మల్ రెడ్డి రామ్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భముగా రాంరెడ్డి,రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ ముందుగా ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఎంతో మంది అమరవీరుల త్యాగఫలం , మన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి శ్రీమతి సోనియా గాంధీ పుణ్యం వలనే మన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బద్దూరి వెంకటేశ్వర రెడ్డి , మంజులా రెడ్డి, తిరుమల రెడ్డి , రవికేశవ నాయుడు , పన్యాల జైపాల్ రెడ్డి , జ్యోతి ,శరత్ కుమార్ రెడ్డి, నరేందర్ , శ్రీనివాస్, భాస్కర్, రమణా రెడ్డి తదితరులున్నారు.



## త్యాగాలను చూసి సోనియా గాంధీ రాష్ట్రం ఇచ్చింది

▸▸ **టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్**

**సికింద్రాబాద్, విశాలభారతి :** ప్రజా పాలన లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ వేడుకలను తెలంగాణ కోసం పోరాడిన సకలజునులకు సముచిత గౌరవించడాన్ని స్వాగతిస్తున్నారు.సోనియా గాంధీ ఆలోచన తోనే తెలంగాణ ఆవిర్భవించిందని అన్నారు టీపీసీసీ అధికార ప్రతినిధి చనగని దయాకర్ అన్నారు. ఆదివారం రాత్రి ఓయూ ఆర్ట్స్ కళాశాలలో కొవ్వుఒత్తుల ర్యాలీ నిర్వహించారు.ప్రజా ప్రభుత్వం సీఎం అన్ని వర్గాల అభివృద్ధి కోసం, నిరుద్యోగ నిర్మూలన, రైతుల జీవితాలలో వెలుగుల నింపడం కోసం ఆలోచన చేయడం, ప్రజల ఆలోచనల తో ముందుకు వెళ్తుందని అన్నారు. రానున్న రోజుల్లో రాస్తా ముఖ్యమంత్రిని ఓయుకు తీసుక వచ్చే భాధ్యత తీసుకొని తెలంగాణ యూనివర్సిటీల అభివృద్ధి కోసం, నియామకాల కోసం ప్రభుత్వం ఆలోచన చేస్తుందని అన్నారు.






## క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతులు ప్రధానం

▸▸ **త్వరలో మండల స్థాయిలో క్రికెట్ పోటీలు**

▸▸ **బియన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి**

**ఇబ్రహీంపట్నం విశాలభారతి :** యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామంలో బీఎన్ రెడ్డి ట్రస్ట్ అధ్వర్యంలో ఎన్ పిఎల్ సీజన్ - 3 క్రికెట్ టోర్నమెంట్ గత రెండు నెలలుగా హోరాహోరీగా సాగుతుంది. ఆదివారం ముగింపు కార్యక్రమానికి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్ర శేఖర్ రెడ్డి హాజరయ్యారు. మొదటి విజేతగా నందివనపర్తి ఛాంపియన్స్ , రన్నరప్ గా జాగ్వర్స్ జట్లు నిలిచాయి. అనంతరం విజేతలకు బహుమతులు చంద్ర శేఖర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని అన్నారు. క్రీడలతో శారీరక దారుఢ్యంతోపాటు.. మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. గ్రామాల్లోని యువకులు మద్యపానం ధూమపానానికి దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ రాచల వెంకటేశ్వర్లు , ప్రాథమిక సహకార సంఘం మాజీ చైర్మన్ కంబాలపల్లి మల్లారెడ్డి , కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ముడెడ్ల వెంకట్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు కొండాపురం నాగరాజు , కాంగ్రెస్ పార్టీ నాయకుడు పంది సుధాకర్ , కొంగరి జంగయ్య (టీచర్ ), మాజీ ఉపసర్పంచ్ నెర్ర భాష , ఆర్గనైజర్స్ తదితరులు పాల్గొన్నారు.



## మరోమారు ప్రధాని మోదీయే..

▸▸ **మూడవసారి కేంద్రంలో బీజేపీ దే అధికారం**

▸▸ **బీజేవైఎం మండల కార్యదర్శి బన్నే శివ**

ఇబ్రహీంపట్నం , విశాలభారతిబీ

కేంద్రంలో మరోమారు బీజేపీ అధికారంలోకి రావడం మళ్ళీ ప్రధాని మోదీయే కావడం ఖాయమని యాచారం మండలం బీజేవైఎం మండల కార్యదర్శి , యువనాయకుడు బన్నే శివమోడీ అన్నారు భువనగిరి పార్లమెంట్ గడ్డ పైన బీజేపీ జెండా ఎగరబోతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత ప్రధాని మంత్రి నరేంద్ర మోడీకే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వం చేసిన పనుల్లో కేంద్ర ప్రభుత్వం వాటా ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తే అభివృద్ధి పనులు చేశారని అన్నారు. కుటుంబ పాలన చేసి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. దేశంలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించారని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ 400 సీట్లు గెలువడం ఖాయమన్నారు.



కమల్ హాసన్

# సుభాస్కరన్ గారు పెట్టుకున్న నమ్మకమే భారతీయుడు 2



యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ తో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ రెడ్ జెయింట్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మించిన భారీ బడ్జెట్ చిత్రం 'భారతీయుడు 2'. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో జూలై 12న ఈ చిత్రం గ్రాండ్ లెవల్లో రిలీజ్ కానుంది. జూన్ 1న చెన్నైలో సినీ ప్రముఖులు సమక్షంలో ఆడియో వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు హీరో శింబు, డైరెక్టర్ లోకేష్ కనకరాజ్, నెల్సన్, నిర్మాత ఏ ఎం రత్నం, ఏసియన్ సినిమాస్ సునీల్ నారంగ్, భరత్ నారంగ్ వంటి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో శృతి హాసన్, మౌనీ రాయ్, శంకర్ కూతరు అదితీ శంకర్, కొడుకు అర్జిత్ శంకర్ లైవ్ పర్ఫామెన్స్‌లు అందరినీ ఆకట్టుకున్నాయి. ఇక ఈ ఈవెంట్ లో. యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ మాట్లాడుతూ.. '28 ఏళ్ల క్రితం ఇండియన్ సినిమా టైంలో నేను శివాజీ గణేశన్ గారితో ఓ సినిమా చేయాలి. ఆ టైంలోనే శంకర్ ఇండియన్ కథతో వచ్చారు. రెండు కథలు కొంచెం దగ్గరదగ్గరగా ఉన్నాయి. అదే విషయాన్ని శివాజీ గణేశన్ గారితో చెప్పాను. 'శంకర్ గారితోనే సినిమా చేయండి.. ఆయన ఆల్రెడీ ఓ సినిమాను తీశారు. మనం ఇప్పటికే ఎన్నో సినిమాలు కలిసి చేశాం' అని నాతో ఆయన అన్నారు. ఆయన అన్న ఒక్క మాటతో, ఆ నమ్మకంతోనే శంకర్ గారితో ఇండియన్ సినిమా చేశాను. ఆ టైంలో నేను గానీ, శంకర్ గానీ రెమ్యూనరేషన్‌ల గురించి మాట్లాడుకోలేదు. ఏ ఎం రత్నం గారు సినిమాను అద్భుతంగా నిర్మించారు. ఆ టైంలోనే నేను శంకర్ గారితో సీక్వెల్ గురించి మాట్లాడాను. కానీ శంకర్ గారు మాత్రం కథ రెడీగా లేదని అన్నారు. మళ్లీ ఇన్నేళ్లకు అంటే 28 ఏళ్ల తరువాత ఇండియన్ 2 చేశాం. ఈ ప్రాజెక్ట్ ఇక్కడి వరకు వచ్చిందంటే లైకా అధినేత సుభాస్కరన్ గారే కారణం. ఎన్నో సవాళ్లు ఎదురైనా మాకు అండగా నిలిచారు. ఇక్కడి వరకు తీసుకొచ్చారు. ఆయన మాపై పెట్టిన నమ్మకమే ఈ చిత్రం. ఆయన నమ్మకానికి తగ్గట్టుగానే ఈ సినిమాను మేం చేశాం. మా చిత్రానికి సపోర్ట్ చేసిన ఉదయనిధి స్టాలిన్, తమిళ కుమరన్, సెంబగ మూర్తికి థాంక్స్. కాజల్, రకుల్, సిద్ధార్థ్, ఎస్ జే సూర్య, సముద్రఖని ఇలా అందరూ అద్భుతమైన పాత్రలు పోషించారు. అనిరుధ్ సంగీతంలో ఎప్పుడూ ఎనర్జీ ఉంటుంది. ఆయన అద్భుతమైన పాటలు ఇచ్చారు. రవి వర్మన్ నాకు అసిస్టెంట్ కెమెరామెన్‌గా ఉన్న టైం నుంచీ తెలుసు. ఆయన అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. ఇండియన్ సినిమాకు మేకప్ ఆర్టిస్ట్‌గా పని చేసిన హాలీవుడ్ టెక్నీషియన్‌తో మళ్లీ పని చేయడం ఆనందంగా ఉంది. నాకు సహకరించిన టీం మెంబర్స్ అందరికీ థాంక్స్' అని అన్నారు.

# అందాల సమంత కొత్త అందం



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత అనారోగ్య కారణంగా గత ఏడాది కాలంగా కొత్త సినిమాలు చేయడం లేదు. ఏడాది పాటు షూటింగ్స్ కు పూర్తిగా దూరంగా ఉన్న సమంత ఎట్టకేలకు కెమెరా ముందుకు వచ్చిన విషయం తెల్సిందే. ఖుషి సినిమా తర్వాత సమంత నుంచి రాబోతున్న సినిమా కోసం ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. సినిమాల్లో హీరోయిన్ గా నటించకున్నా కూడా ఈ అమ్మడు సోషల్ మీడియాలో రెగ్యులర్ గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తూనే ఉంది. షూటింగ్స్ కు ఏడాది బ్రేక్ తీసుకున్న సమయంలో కూడా సమంత ఫోటో షూట్స్ తో ఆకట్టుకుంది. తాజాగా ఈ ఫోటోలను సమంత ఇన్ స్టా లో షేర్ చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. సమంత ఈ మధ్య కాలంలో మరింత అందంగా తయారు అయ్యిందని ఫ్యాన్స్ మరియు నెటిజన్స్ ఈ ఫోటోలను తెగ షేర్ చేస్తున్నారు. నెట్టింట సమంత ఫోటోలు ఎప్పటిలాగే వైరల్ అవుతున్నాయి. సమంతకు సంబంధించిన ఏ ఫోటోలు షేర్ చేసినా కూడా అవి ఫ్యాన్స్ మరియు నెటిజన్స్ దృష్టిని ఆకర్షించడం, అందరూ వాటిని షేర్ చేయడం మనం చూస్తూ ఉన్నాం. తాజాగా ఈ ఫోటోలను కూడా నెటిజన్స్ తెగ షేర్ చేస్తున్నారు. ప్రస్తుతం సమంత 'బంగారం' సినిమాలో నటిస్తుంది. ఇప్పటికే విడుదల అయిన ఫస్ట్ లుక్ పోస్టర్ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. గన్ పట్టుకుని ఉన్న సమంత పోస్టర్ ను సోషల్ మీడియా ద్వారా ఒక్కసారిగా హైప్ క్రియేట్ చేశారు. ఈ ఏడాదిలోనే వెబ్ సిరీస్ మరియు సినిమాతో సమంత ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

# 'కుబేర' మేజర్ యాక్షన్ షెడ్యూల్ ప్రారంభం

సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, నేషనల్ అవార్డు విన్నింగ్ ఫిల్మ్ శేఖర్ కమ్ముల మోస్ట్ అవైటెడ్ మైథలాజికల్ పాన్ఇండియన్ మూవీ 'కుబేర' మెయిన్ యాక్షన్ షెడ్యూల్ హైదరాబాద్‌లో ప్రారంభమైంది. హైదరాబాద్‌లో వేసిన స్పెషల్ సెట్ స్‌లో షూటింగ్ జరుగుతోంది. మొత్తం నటీనటులతో కూడిన హ్యూజ్ షెడ్యూల్ ఇది. ప్రస్తుతం జరుగుతున్న ఈ షెడ్యూల్‌లో ధనుష్, నాగార్జున ఇద్దరూ కొన్ని బ్రీత్ టేకింగ్ స్టంట్స్ పెర్ఫార్ చేస్తున్నారు. ఈ మాగ్నమ్ ఓపస్ ధనుష్ , నాగార్జునలను ఫస్ట్ లుక్ పోస్టర్‌లలో చూపిన విధంగా డిఫరెంట్ క్యారెక్టర్స్ లో ప్రెజెంట్ చేస్తోంది. ఇప్పటికే ఈ సినిమా చాలా వరకు టాకీ పార్ట్‌లు పూర్తయ్యాయి. రష్మిక మందన్న, జిమ్ సర్భ్ ఇతర ప్రముఖ పాత్రల్లో కనిపించనున్న ఈ హైబడ్జెట్ సోషల్ డ్రామా పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా ఏకకాలంలో జరుగుతున్నాయి. సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ఈ ప్రాజెక్ట్‌ని డైరెక్టర్ చేయడం, ఇద్దరు బిగ్గెస్ట్ సూపర్ స్టార్స్ లీడ్ లో నటించడం, ప్రముఖ నిర్మాణ సంస్థలు నిర్మించడంతో కుబేర ఇప్పటికే దేశవ్యాప్తంగా హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి, అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'శేఖర్ కమ్ముల కుబేర' పాన్ఇండియా మల్టీ లాంగ్వేజ్ మూవీ. తమిళం, తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో షూట్ చేస్తున్నారు.





# అది నాకు అవసరం

అందం, నటన, డ్యాన్స్‌తో అభిమానులను అలరిస్తున్నది మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా. నటనకు ఆస్కారం ఉన్న క్యారెక్టర్లతోపాటు గ్లామర్ రోల్స్‌తోనూ మెప్పిస్తున్న ఈ బ్యూటీ.. తాజాగా ముద్దు సీన్లతోపాటు శృంగార సన్నివేశాల్లో నటించకూడదనే రూల్‌ను పక్కన పెట్టేసింది. 'లస్ట్ స్టోరీస్-2'లో తమన్నా నటించిన సన్నివేశాలు అభిమానులకు కంటి మీద కునుకు లేకుండా చేశాయి. 'లస్ట్ స్టోరీస్-2' సిరీస్‌లో శృంగార సన్నివేశాల్లో నటించడంపై ఒక ఇంటర్వ్యూలో బోల్డ్ కామెంట్స్ చేసిందీ భామ. 'లస్ట్ స్టోరీస్ మొదటి భాగం చూసిన తర్వాత శృంగార సన్నివేశాలపై నా అభిప్రాయమే మారిపోయింది. బోల్డ్‌గా కనిపిస్తే తప్పేంటి అని నన్ను నేనే ప్రశ్నించుకున్నాను. అందుకే 'లస్ట్ స్టోరీస్-2'లో నటించాను. అభిమానులు ఇలాంటి సిరీస్‌లు, సీన్లు చూడడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ప్రజలు నన్ను ఎలా చూడాలని అనుకుంటున్నారో అలాగే స్క్రీన్‌పై కనిపించాలి. నటిగా అది నాకు అవసరం. బోల్డ్ సీన్స్‌లో నటించేటప్పుడు టెన్షన్ పడలేదు. ఆ క్రెడిట్ విజయ్ వర్మకు దక్కుతుంది. తను నన్ను ఎంతో జాగ్రత్తగా చూసుకున్నారు' అని చెప్పుకొచ్చింది తమన్నా.




# ఓసీ ట్రైలర్ లాంచ్

కౌండిన్య ప్రొడక్షన్స్ పై బీవీస్ నిర్మాతగా, విష్ణు బొంపెల్లి దర్శకత్వంలో హరీష్ బొంపెల్లి, మాన్య సలాడి ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం ఓసి. ఈ రోజు ఘనంగా ఓసీ థియేట్రికల్ ట్రైలర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి తెలుగు చిత్రపరిశ్రమ నిర్మాత, నటుడు మురళి మోహన్, కామారెడ్డి ఎమ్మెల్యే కాటెపల్లి వెంకటరమణారెడ్డి, మాజీ డీసీపీ సుంకర సత్యనారాయణ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ట్రైలర్ అనంతం జూన్ 7న విడుదల కాబోతున్న ఈ చిత్రం మొదటి టికెట్‌ను ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా లాంచ్ చేసి, ఫస్ట్ టికెట్ ఆయనే తీసుకున్నారు. ఈ సందర్భంగా మీడియా సమావేశం నిర్వహించారు. డా. మురళి మోహన్ మాట్లాడుతూ.. డబ్బులున్నంత మాత్రానా హీరో అవలేరు, దానికి ఎంతో శ్రమ, పట్టుదలతో పాటు అదృష్టం కూడా ఉండాలి అని అన్నారు. ఇక ఓసీ చిత్రం ట్రైలర్ చాలా బాగుంది అని కొనియాడారు. ఈ సందర్భంగా సినిమా దర్శక నిర్మాతలతో పాటు పనిచేసిన ప్రతీ ఒక్కరికి శుభాకాంక్షలు చెప్పారు. ఈ మధ్య చిన్న, పెద్ద సినిమాలు చాలానే వస్తున్నాయి. కానీ కథ, కంటెంట్ ఉన్న సినిమాలే బాక్స్ ఆఫీస్ వద్ద నిలబడుతున్నాయని పేర్కొన్నారు. తెలుగు పరిశ్రమ వైపు ఈరోజు ప్రపంచమే చూస్తోంది, మంచి మంచి కథలతో కొత్త ఆలోచనలతో యువకులు ముందుకు రావాలి అన్నారు. అలాగే ఓసీ సినిమా ట్రైలర్ చూస్తేనే ఇలా ఉందంటే విడుదల తరువాత ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతుందని నమ్మకంగా తెలిపారు. ఇక ఓసీ అంటే ఏంటో తెలియాలంటే అందరితో పాటు తాను కూడా జూన్ 7 వరకు ఎదురు చూస్తా అని పేర్కొన్నారు.

# సెకండ్ షెడ్యూల్ షూటింగ్ కు సిద్ధమవుతున్న "పేషన్"



సుధీష్ వెంకట్, అంకిత సాహ, శ్రేయాసి షా హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "పేషన్". ఫ్యాషన్ డిజైనింగ్ కాలేజ్ నేపథ్యంగా సాగే ప్రేమ కథా చిత్రమిది. ఈ సినిమాను బిఎల్ఎన్ సినిమా, రెడ్ యాంట్ క్రియేషన్స్ బ్యానర్స్ పై డాక్టర్ అరుణ్ కుమార్ మొండితోక, నరసింహ యేలె, ఉమేష్ చిక్కు నిర్మిస్తున్నారు. "పేషన్" చిత్రంతో ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ అరవింద్ జోషువా దర్శకుడిగా తెలుగు తెరకు పరిచయమవుతున్నారు. ఆయన స్టార్ డైరెక్టర్స్ శేఖర్ కమ్ముల, మదన్, మోహన కృష్ణ ఇంద్రగంటి వంటి వారి వద్ద పనిచేశారు. ప్రస్తుతం "పేషన్" మూవీ రెగ్యులర్ చిత్రీకరణలో ఉంది. హైదరాబాద్ లోని కొన్ని పాషన్ కాలేజీలలో 20 రోజుల పాటు తొలి షెడ్యూల్ చిత్రీకరణ జరిపారు. రెండో షెడ్యూల్ కు మూవీ టీమ్ రెడీ అవుతోంది. ఈ సందర్భంగా దర్శకుడు అరవింద్ జోషువా మాట్లాడుతూ హైదరాబాద్ లోని కొన్ని ఫ్యాషన్ కాలేజీలలో 20 రోజులపాటు సినిమాలోని కొన్ని ప్రధాన సన్నివేశాలని చిత్రించాం. ఇప్పుడు రెండవ షెడ్యూల్ కి సిద్ధమవుతున్నాం. ఫ్యాషన్ ప్రపంచానికి సంబంధించి ఇంతకుముందు ఎపుడూ రానటువంటి ఒక సమగ్రమైన, సాంకేతిక పరిజ్ఞానంతో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాం. ఈ తరహాలో వస్తున్న మొట్టమొదటి భారతీయ సినిమా "పేషన్" అని చెప్పుకోవచ్చు. ప్రేమ, ఆకర్షణకి సంబంధించి యువతలో ఉన్న అనేకమైన ప్రశ్నలకి ఈ సినిమా సమాధానం అవుతుంది అన్నారు.

## 'శ్వాగ్' నుంచి ఉత్పల దేవిగా
# మీరా జాస్మిన్



టైటిల్ స్టోరీ గ్లింప్స్, క్వీన్ గారి శ్వాగ్ గ్లింప్స్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసిన తర్వాత 'శ్వాగ్' మేకర్స్ ఎవర్‌గ్రీన్ బ్యూటీ మీరా జాస్మిన్‌ను ఉత్పల దేవిగా పరిచయం చేశారు. ఆమె రాణి కావాల్సింది. కానీ ఆమె హీడెడ్నెస్, కైండ్ నేచర్ కారణంగా సింహాసనాన్ని కోల్పోయింది. ఇది చాలా స్ట్రేంజ్ రీజన్? 'శ్వాగ్' వరల్డ్ ఎంత ఎక్స్ ట్రార్డినరీ వుంటుందో దీనిబట్టి ఊహించుకోవచ్చు. క్యారెక్టర్ ఇంట్రడక్షన్ పోస్టర్‌లో మీరా జాస్మిన్ హెవీ జ్యువెలరీ డిజైనర్ వేర్‌లో రాణిలా కనిపిస్తుంది. ఆమె క్యారెక్టర్ కు ఇది పెర్ఫెక్ట్ లుక్. కొంత బ్రేక్ తీసుకున్న మీరా జాస్మిన్ చాలా కాలం తర్వాత ఈ సినిమాలో కీలక పాత్రలో కనిపించనుంది. శ్రీవిష్ణు, హసిత్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వింజమర వంశంలో క్వీన్ రుక్మిణి దేవిగా రీతూ వర్మ లీడ్ రోల్ లో నటిస్తోంది. అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న శ్వాగ్ శ్రీవిష్ణు, హసిత్ గోలీల నుండి మరొక యూనిక్ అటెంప్ట్.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.